RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 51 పేజీలు: 08 బుధవారం 06 ఆగస్టు 2025

# జంతర్ మంతర్ వద్ద ధర్నా



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ పార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ పాల్గొంటారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను ఆమోదించేలా కేంద్రంపై మరింత ఒత్తిడి తెచ్చేలా మూడు రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇవ్వనున్నారు. ఈ ధర్నాలో పాల్గొనేందుకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సహ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు ఢిల్లీకి చేరుకున్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ అగ్రనేతలు సైతం పాల్గొననున్నారు

# రాజీనామాకైనా సిద్ధమే

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని..అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు.



# న్యాయ వ్యవస్థనే అవమానిస్తారా?



ప్రజా గొంతుక డెస్క్ మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసీ ఘోష్ నివేదికనూ అవమానిస్తున్నారా..?' అంటూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్కుమార్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీసుకు వచ్చి ఏకంగా జ్యుడీషియల్ కమిషన్ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయబద్ధ కమిషన్కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లిందని చెప్పారు. ఇంకా ఎన్నిరోజులు ఇలా తెలంగాణ ప్రజల కండ్లుగప్పి, మభ్యపెడతారని వివరించారు. విచారణ కమిషన్ తేల్చిన విషయాలపైనా, ఇచ్చిన నివేదికపైన అసెంబ్లీలో చర్చిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై మా ప్రభుత్వానికి గౌరవముందని తెలిపారు. అందుకే అసెంబ్లీలో ఈ నివేదికను చర్చించేందుకు సిద్ధంగా ఉందనీ, కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు, అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఫామ్హౌజ్లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలని అన్నారు

# కలియుగం చూపిస్తున్న చంద్రబాబు పాలన

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో చంద్రబాబు పాలన చూస్తుంటే కలియుగం అంటే ఎలా ఉంటుందో కనిపిస్తుందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు.





# మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో నేను లేను

ప్రజా గొంతుక డెస్క్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. 'మా తమ్మునికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో నేను లేను.కేంద్ర పెద్దలు మాటిచ్చినట్లు నాకు తెలియదు. మంత్రి పదవుల విషయంలో అధిష్టానం, సీఎం నిర్ణయాలు తీసుకుంటారు. మంత్రి పదవి అడగటం కోసం నేను ఢిల్లీకి రాలేదు. మంత్రివర్గంలో నేనొక సీనియర్ మంత్రిని. నేను మొదటి నుంచి ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను' అని చెప్పారు.

# మీరంతా స్వర్గానికే...

ప్రజా గొంతుక డెస్క్ ఉత్తర్‌ప్రదేశ్ లో కాన్పుర్ దెహాత్ జిల్లాలో వరదలు సంభవించాయి. వారి బాధలు విన్న తర్వాత మంత్రి నుంచి వచ్చిన స్పందనకు వారు కంగుతిన్నారు. "గంగమ్మతల్లి తన తన బిడ్డల పాదాలు కడగడానికి వస్తుంది. ఆ దర్శనం ద్వారానే ఆ బిడ్డలు స్వర్గానికి వెళతారు. మిమ్మల్ని విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి" అంటూ సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి.





# ఈవీఎంలు వద్దు..

ప్రజా గొంతుక డెస్క్ ఈవీఎంలు వద్దు పేపర్ బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పేపర్ బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. బీహార్ ఎన్నికల నుంచే పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికల జరపాలి. ఈవీఎంలపై అనేక అనుమానాలు ఉన్నాయి. అనేక దేశాలు బ్యాలెట్ విధానంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలపై బాండ్ పేపర్లతో ప్రజలను వంచించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోతే ప్రజలు శిక్షించేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి. హామీలు నెరవేర్చకపోతే సభ్యత్వం రద్దు చేయాలి.

RNI:TGTEL/25/A1032

ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 06 ఆగస్టు 2025

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన మెదక్ జిల్లా ఎంపీ.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 05:మెదక్ జిల్లా. శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామంలో రైతుల బారుమోటర్ లకు విద్యుత్ సరఫరా కి సమ్యసలు ఎదుర్కొంటున్న విషయం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు కు రైతులు తెలియజేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎంపీకి కోండల్ రావు ఫోన్ ద్వారా సమస్యను చెప్పడంతో మెదక్ జిల్లా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వెంటనే తూప్రాన్ విద్యుత్ శాఖ ఏడి కి ఫోన్ చేసి సమస్యను తెలియజేయడంతో ఏడి వెంటనే శాశ్వత పరిష్కారం అయ్యేట్లు కొత్త స్థంబాలు ఏర్పాటు చేశారు.రైతులు ఈ సమస్యను పరిష్కరించినందుకు, విద్యుత్ ఏడి కి , ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీ చొరవతో రోడ్డు విస్తరణ పనులు పునః ప్రారంభం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 05:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది. రెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది. ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు. కాబట్టి ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి.అనంతరం అశోక్ సాదుల గారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించిన సునితా లక్ష్మారెడ్డి గారు తన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని తెలియజేశారు. రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పుకొచ్చారు.

## విద్యార్థులతో పాఠశాల పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 05: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల పనులు చేయించడం జరుగుతుంది. అటెండర్ చేయవలసిన పనులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో చేయించడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు అంటున్నారు. మంగళవారం రోజున మధ్యాహ్నం విద్యార్థులతో వాటర్ బబుల్స్ మోహించడం జరుగుతుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులతో వాటర్ బబుల్స్ మోపిస్తున్నారని అడగగా అటెండర్ ఇవాళ లీవ్ లో ఉన్నాడని చెప్పడం జరిగింది. ఈ విషయంపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి చర్య తీసుకోగలరని కోరుచున్న గ్రామస్తులు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్య.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం సోలిపురం గ్రామంలో మంగళవారం ఉదయం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటన మేరకు నీరు సకల కోటి ప్రాణాలకు జీవన విధానాన్ని మనిషి జీవన విధానం చెరువులోకి చుట్టూ అల్లుకుందని పేర్కొన్నారు. కబ్జాలకు గురైన సోలిపురం చెరువులను పరిశీలించారు. మునుగోడు నియోజకవర్గంలో వర్గపు నీటి పైన ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేసుకుంటున్నారని వర్గపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకోవడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరు మీద వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పైపైనే పనులు చేసి వేలకోట్ల రూపాయలు దండుకుందన్నారు. గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదన్నారు .నిండిన చెరువుల ద్వారా మూడు నాలుగు సంవత్సరాల వరకు వ్యవసాయం చేసుకోవచ్చని చెరువులు నిండుగా ఉండటం వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు. కబ్జాకు గురి అయిన చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోలిపురం వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించి ఆయన ఆ గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను ప్రతిసారి పోలీస్ స్టేషన్కు వెళ్లొద్దని గ్రామ ప్రజలకు తెలియపరిచారు. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం వల్ల సమయం ఖర్చు వృధా అవుతుందన్నారు . గ్రామస్తులందరూ, కలిసికట్టుగా ఉండి చెరువుల ఉన్నది నిర్మాణం యజ్ఞంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మునుగోడు మండల నాయకులతో పాటు చండూరు డివిజన్ ఆర్డీవో శ్రీదేవి ,మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయితీ రాజు ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొలుగుల భాగ్య




హైదరాబాద్ ఆగస్టు 5 ప్రజా గొంతుక డెస్క్ ఎరుకల హక్కుల. పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బొలుగుల భాగ్యను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు వెలుగు ప్రభాకర్ ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా బొలుగుల భాగ్య మాట్లాడుతూ ఎరుకుల హక్కుల కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని రాష్ట్రవ్యాప్తంగా ఎరుకల కుల మహిళలను పెద్ద ఎత్తున సమీకరిస్తానని నన్ను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు వెలుగు ప్రభాకర్.రాష్ట్ర అధ్యక్షులు దేవరాయ సాయిలు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాన్పాటి కృష్ణ. ..కు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి ఫై మూన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అనిల్ కుమార్ ప్రారంభించడం జరిగినది. ఈ యొక్క రక్తదాన శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కుంచం కృష్ణారావు హాజరై శిబిరంలో 59 వ సారి రక్తదానం చేయడం జరిగినది. ఈ యొక్క రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం డిస్టిక్ బ్రాంచ్ వారి ఆర్థిక సహకారంతో పండ్లు కూల్డ్రింక్స్, బిస్కెట్స్, వాటర్ పంపిణీ చేయడం జరిగినది. ఈ యొక్క రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం డిస్టిక్ బ్రాంచ్ సెక్రటరీ సూర్యప్రకాశరావు కోఆర్డినేటర్ గజేంద్రుల నాగేశ్వరరావు మేనేజింగ్ సభ్యులు జల్లా వెంకటేశ్వర్లు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ తెలంగాణ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ జి. డేనియల్ రాజు కోన సత్యనారాయణ గుప్తా పౌండేషన్ వ్యవస్థాపకులు కోన నరసింహారావు కోమటిడి శ్రీనివాసరావు ఆసుపత్రి సిబ్బంది రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ కంటి సైదులు పై దాడి ని ఖండించిన ముదిరాజ్ సంఘం నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండలం రావినూతల గ్రామంలో ముదిరాజ్ సంఘం మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గణపారపు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం జిల్లా కన్వీనర్ రావినూతల మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు బొమ్మకంటి సైదులు పై దాడి చేయటం హేయమైన చర్య అని టిఆర్ఎస్ నాయకులు కోమ్మినేని ఉపేంద్ర చేబ్రోలు మల్లికార్జునరావు భౌతిక దాడులకు పాల్పడటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అలాగే కులవృత్తులు చేసుకొనే వారిపై ఈ రకమైన భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ ప్రజలకు మంచి చేస్తున్న మత్స్యకారులను చులకనగా చూస్తూ అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శిస్తూ దాడి చేయడం అమానుషం అన్నారు. ఇటువంటి దాడులు చేసేవారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన ముదిరాజ్ సంఘం ఆందోళనలను తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో రావినూతల గ్రామ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు బొమ్మకంటి సైదులు రెడ్డి బోయిన వీరబాబు చిన్న బీరవల్లి అధ్యక్షులు మంచి బోయిన సైదులు రావినూతల మత్స్య శాఖ కార్యదర్శి గణపారపు నాగేశ్వరావు ముదిరాజ్ సోమనబోయిన రాంబాబు కోలా శ్రీకాంత్బోనకల్ అధ్యక్షులు తెలగపల్లి సాంబయ్యముష్టికుంట అధ్యక్షులు దొప్ప శ్రీనుచిరునోముల అధ్యక్షులు జోల స్వామిలక్ష్మిపురం అధ్యక్షులు చింతకాయల కోటయ్య,తూటికుంట్ల అధ్యక్షులు మరీదు నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

## ఇమామ్ మోజం లకు గౌరవ వేతనం ఇవ్వాలి .



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 05: మెదక్ జిల్లా.శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి.లాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం ఇవ్వాలి దేశంలో ఎక్కడా లేనివిధంగా మరి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఇలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చారు మరి ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతా ఉన్నారు మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తా ఉన్నారు. మరి వారికి ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతా ఉన్నాను ఇప్పుడు ఆదయాద్వీకరణ పత్రం అడగడం సమాజం కాదు.మరి వాళ్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారు వాళ్ల దగ్గర సమయం కూడా ఉండదు ఆధార్ కార్డు పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది.మరి ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే ప్రకారం ఇచ్చారు ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్,మౌజం లు ఇబ్బంది పడతారు.అని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మౌజం లకు 10,000 వేల రూపాయలు ఇస్తానని, ఇమాములకు 12,000 ఇస్తానని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.

## పేదల స్వంత ఇంటి కళ సాకారం అవుతున్న వేళ.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 5 : మెదక్ జిల్లా. చేగుంట మండలం,చందాయిపేట గ్రామం లో నిర్మిస్తున్న 30 ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించిన, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూఎన్నో సంవత్సరాల తర్వాత, ప్రతి పేదవాడి స్వంత ఇంటి కళ నెరవేరుతున్న సందర్బంగా సంతొషం వ్యక్తం చేస్తూ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక తాజా మాజీ సర్పంచ్లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు మొజాంబిల్,కమిటీ సభ్యుడు శివరాజయ్య,సీనియర్ నాయకులు ఆకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక




నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:05 జులై 20న మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన నల్లగొండ జిల్లా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ (600 మీటర్స్) లో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.పవన్ కుమార్ 600 మీటర్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ఈనెల ఆగస్టు 6, 7, తేదీల్లో జనగాం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా



వెంకటాపురం, ఆగస్టు 5 ప్రజాగొంతుక :ములుగు జిల్లా, నూగురు వెంకటాపురం మండలం పాత్రపురం వర్ద పాలెం వాగు గోదావరి పాయ సంగమం వర్ద మంగళవారం ఉదయం ట్రాక్టర్ వాగు దాటి ఒడ్డు అక్కే సమయంలో ట్రాక్టర్ బోల్తా కొట్టింది. లంకలో దుక్కులు దున్నెందుకు వెళుతున్న ట్రాక్టర్ లోతు తక్కువగ వున్నా పాలెం మొత్త వర్ధ గొర్రు తగిలించుకొని ఒడ్డు అక్కే సమయం లో ట్రాక్టర్ బోల్తా పడింది. డ్రైవర్, మరియు మరొకవేక్తి ట్రాక్టర్ పై నుండి ప్రక్కకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇసుకలో ఇరుకున్న ట్రాక్టర్ ను చుట్టుప్రక్కల వున్నా వెక్తులు జేసీబీ సహాయంతో వెలికి తీశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# కొత్తపల్లి విద్యార్థులకు బూట్ల పంపిణీ



నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:05 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు అందరికీ బుసిరెడ్డి ఫౌండేషన్ తరపున ఉచితంగా బూట్లు అందజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా,సర్కారు బడులను బలోపేతం చేయాలనే గొప్ప ఆశయంతో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందుకు వెళుతుందని ఫౌండేషన్ తరపున విచ్చేసిన కొంపెల్లి మాజీ సర్పంచ్ దిలీప్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ బడులను నిలబెట్టాలని సదుద్దేశంతో తమ ఫౌండేషన్ ఎప్పుడు పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు ఉత్తమంగా చదివి ఉన్నతంగా ఎదగడానికి తమ వంతు గా సహకారం అందజేస్తామని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ జిహెచ్ఎం దాస వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు సైదులు, ప్రశాంత్, ఎంపీపీ ఎస్ కొత్తపల్లి ఉపాధ్యాయులు దివ్యలక్ష్మి,ఓ సరిత, జి సత్యనారాయణ రెడ్డి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ లో బైక్ దొంగ అరెస్ట్



షాద్‌నగర్, ఆగస్టు 5 (మన సాక్షి గొంతుక): ఇండ్లు, దుకాణాల ముందు తాళాలు వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను ఎంచుకుని, ఎవరూ చూడని సమయంలో దొంగిలిస్తూ షాద్‌నగర్ లో సంచలనం సృష్టించిన ఓ బైక్ దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని కొత్తూరు మండలం ఇనుములనర్వ గ్రామానికి చెందిన కొర్ర వినోద్ గా పోలీసులు గుర్తించారు. జూన్ 19న చెరుకుపల్లి గ్రామానికి చెందిన నర్సింలు తన బైక్‌ను షాద్‌నగర్ బస్టాండ్ సమీపంలోని కొరియర్ ఆఫీసు వద్ద పార్క్ చేసి, జూన్ 21న తిరిగి వచ్చి చూడగా వాహనం కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో నిమగ్నమైన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు హ్యాండిల్ విరగగొట్టి బైకులను చోరీ చేస్తున్నాడని విచారణలో వెల్లడైంది. ఇప్పటివరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు వాహనాలు దొంగిలించాడని అంగీకరించాడు. అంతేకాకుండా, కొత్తూరు పీఎస్‌లో 4, ఆర్జీఐ పీఎస్‌లో 1, అఫ్జల్గంజ్ పీఎస్‌లో 2 కేసులు కలిపి మొత్తం 11 చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విశేషంగా స్పందించిన షాద్‌నగర్ పోలీస్ బృందం నిందితుడి వద్ద నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకుంది. ఏసిపి లక్ష్మీనారాయణ, డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్ పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శివారెడ్డి, క్రైం టీం సభ్యులు రవీందర్, సంతోష్, కరుణాకర్, జాకీర్, రాజులు చాకచక్యంగా పనిచేసినట్లు వెల్లడించారు. ఈ బృందానికి ఉన్నతాధికారుల నుండి రివార్డులు ఇవ్వనున్నట్లు సమాచారం.

# గవర్నమెంట్ హాస్పిటల్ ఉన్నంత వైద్య అధికారులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ శానిటేషన్ వర్కర్స్ కార్మికులు గత మూడు నెలల నుండి వేతనాలు రాక నేడు ధర్నాకు దిగిన సంఘటన ఖమ్మం ప్రభుత్వ ఆస్పటల్ నందు అన్ని తామే అయ్యి పనులు చేస్తున్న కార్మికులు పస్తులు ఉంటున్న పట్టించుకోని అధికారులు గత మూడు నెలల నుండి సామాన్య ప్రజానికంగా ఉంటున్న సమస్యల మీద పిల్లల ఫీజులు నిత్యవస ధరలు అత్యధికం ఇంటి కిరాయిలా పెంపు ఇటువంటి సంఘటనలతో 259 మంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఆటుపోటులు పడుతూ... వాళ్ల సేవలు కొనసాగిస్తున్న వైద్య రంగంలో ఉన్నటువంటి ఉన్నంత అధికారులు నెలకు లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటూ కింద స్థాయి ఉద్యోగస్తుల పట్ల కనికరం లేకుండా ప్రవర్తిస్తున్న విధానానికి కార్మికులు అందరూ తీవ్రమైన వ్యతిరేక విధానాన్ని చూపిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ తరపున ఉన్న ముగ్గురు మంత్రులు కూడా మా యొక్క 2 సంవత్సరాలు సమస్యలు గురించి పట్టించుకున్న నాధుడు లేడు కేవలం మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఓటు బ్యాంకు గా మాత్రమే కనబడుతున్నాము తప్ప మినిమం గుర్తింపు లేని పరిస్థితులు కనబడుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులు వేడుకున్న చూస్తాము చేస్తాము అని కాలం ఎలా గుచ్చుతున్నారు తప్ప పరిష్కారం దిశగా ఆలోచన చేయడం లేదు. మరియు ప్రాముఖ్యంగా నూతనంగా మారిన సూపర్డెంట్ పక్కన చేరిన వేరే డిపార్ట్మెంట్ వారు కూడా మా శానిటేషన్ విభాగంలో ఎంట్రీ అయ్యి పరిష్కార దిశగా చేసే అధికారిని కూడా దూరం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో మిగతా గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు సూపర్డెంట్ ఉన్న పోస్ట్ కి అటాచ్డ్ గా లేని పోస్టులు ఖమ్మంలో పెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. ఖమ్మం వైద్య విభాగంలో వారికి సంబంధం లేని విభాగంలో ల్యాబ్ పరికరాలు పట్టించుకోని ఒక పాత రాజకీయ అధికారి అన్ని తానై సూపర్డెంట్ హోదాలో వ్యవహరిస్తున్న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఇందుకు పట్టించుకోవడం లేదు సూపర్డెంట్ గాని కలవాలి అన్న మర్యాదపూర్వకంగా అపాయింట్మెంట్ కావాలి అన్నా అన్ని తానై నడిపిస్తూ వ్యవహరిస్తున్న అధికారి గతంలోటీ ఎన్ జి ఓ లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇప్పుడు కూడా ఇష్టానుసారంగా డ్యూటీలు చేయకుండా వ్యవహరిస్తున్న పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం కావున ఇప్పటికైనా ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వైద్య విభాగం ఉన్నంత అధికారులకు మా యొక్క సమస్యను పరిష్కరించి మాకు గడిచిన మూడు నెలల వేతనాలు ఇప్పించి రాబోయే నూతన టెండర్ ప్రక్రియలో ఇప్పుడున్న ఖర్చులు నిమిత్తం పరిశీలన చేసి కనీస వేతనం నెలకు 26000/- ఇచ్చే రీతిగా జిల్లా కలెక్టర్ చొరవ చేసుకొని పరిష్కరించాలని ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న 259మంది కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# నవతరం ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కరెంటు లైన్ మెన్ గా పనిచేస్తున్న దారెల్లి బాబురావు కు గత రెండు రోజుల క్రితం ఆరు లక్షల రూపాయలు మరియు కొంత బంగారం ఉన్న ఒక బ్యాగు దొరకగా ఆ బ్యాగును తీసుకుని వెళ్లి మానవత్వంతో పోలీసులకు అప్పగించి పోగొట్టుకున్న వారికి అప్పగించటం జరిగింది ఇలాంటి మానవతా దృక్పథం ఉన్న దారెల్లి బాబురావు ని ఎర్రుపాలెం మండలం నవతరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు కార్యదర్శి సద్గురుతి ముత్యాలరావు గౌరవ సభ్యులు దేవరకొండ కోటేశ్వరావు కిషోర్ మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా ని అందరించండి



ప్రజా గొంతుక/మల్యాల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకులి ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి (బిజెపి- ప్రతి ఇంటికి) కార్యక్రమాన్ని. మల్యాల, గొల్లపల్లి, బల్వంతపూర్, మానాల,గ్రామలలో మంగళవారం నిర్వహించిన భాజపా నాయకులు నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఘర్ ఘర్ బిజెపి ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,కెల్లేటి రమేష్, చిన్న మల్లేశం, నడిపి మల్లేశం.,నాగరాజ్, గంగయ్య. పిల్లి రాజశేఖర్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. బోట్ల ప్రసాద్. గంగారం. సంఘ శంకర్. బైరి బీరయ్య . పొనుగంటి గౌతం. కటకం లత. కొడిదల రాజయ్య. నక్క ఆనందం మామిడి నాగరాజ్. గంగ మల్లు వెంకట్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరి పంగి శ్రీనివాస్:



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య: చండూరు మండల కేంద్రంలో తాస్కానీ గూడెం గోకుల్ కన్వెన్షన్ గార్డెన్ లో దామర అంజయ్య ,అంజమ్మ గార్ల ఏకైక పుత్రుడు భీమ్ కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మర్రిగూడ మండలం రామ్ రెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ లపంగి నరసింహ, కృష్ణయ్య, పెద్ద యాదయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తల్లిపాల వారోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్,ఆగస్ట్ 05,కంగ్టి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాజెక్ట్, తడ్కల్ సెక్టర్ గ్రామం చోకన్పల్లి అంగన్వాడి సెంటర్లలో మంగళవారం తల్లిపాల వరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర ఉత్సవాల్లో భాగంగా తల్లిపాల వరోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. చిన్నారుల తల్లులను తల్లిపాల విశిష్టతను తెలియపరిచారు. ప్రతి తల్లి తమ పిల్లలకు డబ్బాపాలు తాపకుండా తమ పిల్లలు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలంటే కచ్చితంగా తల్లిపాలని తాపాలని సూచించారు. తల్లిపాలు తాపడం వలన చిన్నారులు శారీరక దృఢత్వంతో పాటు, ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. గర్భిణీలు గర్భం దాల్చిన నుంచి తూచా తప్పకుండా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తమ ఆరోగ్యంతో పాటు,తమ గర్భంలో పెరుగుతున్న శిష్వు ఆరోగ్యవంతంగా ఉండే అవకాశం ఉందని అన్నారు. తల్లి పాలు ఎందుకు ముఖ్యంతల్లి పాలలో శిశువుకు మొదటి 6 నెలల్లో అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయి , వాటిలో కొవ్వు, కార్బోహైడ్రేట్లు,ప్రోటీన్లు, విటమిన్లు,ఖనిజాలు మరియు నీరు (1,2,3,4) ఉన్నాయి. ఇది సులభంగా జీర్ణమవుతుంది అని అన్నారు. రొమ్ము పాలు ప్రయోజనాలు? మీ బిడ్డలో అలెర్జీలు రాకుండా తల్లిపాలు సహాయపడతాయి, జలుబు,చెవి ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వంటి అనారోగ్యాల నుంచి తల్లిపాలు మీ బిడ్డను రక్షించడంలో సహాయపడతాయి అని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీజెండాఎగరాలి



ప్రజా గొంతుక/మల్యాల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు...పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా, మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతం కొరకై, మల్యాల మండల%శీ% రాజారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ నంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బతిని శ్రీనివాస్ గౌడ్ మల్లీశ్వరి,వెల్మ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపిపి దార%శీ% ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ఎడిపల్లి రాజీరెడ్డి, బక్క శెట్టి శ్రీనివాస్, శ్రీకాంత్, నరసింహారెడ్డి , చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, సతీష్ రెడ్డి, దిండు ప్రవీణ్, మిట్టి శ్రీనివాస్, కటకం వినయ్, కోరేపు వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్,చిరుత మారుతి, శరత్, నులుగొండ సురేష్ ,మొనుగురి ప్రదీప్, కోరే రెడ్డి, కోలా రాజేశం, బండి రవి, కిషన్ రెడ్డి, ఎండి రఫీక్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ పంపిణీలో అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి

కోలేటి నాగేశ్వరరావు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి..........



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం చింతకాని గ్రామపంచాయతీ పరిధిలోని దళితులకు మూడెకరాల భూమి పంపిణీ లో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని పైరవీకారులు కొంతమంది గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలోని 60 మంది నిరుపేద కుటుంబాలకు రావలసిన భూమిని కొద్ది మంది పేరుతో అక్రమంగా రెవిన్యూ రికార్డులు చేయించుకున్నారని అట్టి భూమి సమిష్టిగా సేద్యం చేసుకోవడం కోసం ఒప్పందంతో ప్రభుత్వం చింతకాని గ్రామ దళితులకు 24 ఎకరాలు భూమి పంపిణీ చేసిందని అట్టి భూమిని దళితుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొద్ది మంది అనుభవిస్తున్నారని న్యాయంగా మొత్తం దళిత కుటుంబాలకు ఆ భూమి పంపిణీ జరగాలని అందుకోసం మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ ధర్నాకి సంఘీభావంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందుల వెంకయ్య జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం సందర్శించి వారి సమస్యలను పరిశీలించి వారి న్యాయమైన పోరాటానికి సంఘీభావం ప్రకటించినారు. అనంతరం మండల తహసిల్దార్ ని సమస్య మీద కలిసినారు ఈ ధర్నా చేస్తున్న దళితుల దగ్గరకు వచ్చి తాసిల్దార్ మీ సమస్యని ఉన్నత అధికారులకు విన్నవించామని వారి నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం మీ భూమి పంపిణీ జరుగుతుందని అంతవరకు ఇరువర్గాలు శాంతి భద్రతల సమస్య సృష్టించద్దని ఆ భూమి వారి పైకి ఇరువర్గాలు వెళ్లవద్దని చెప్పినారు దళితులు మాకు భూమి వచ్చేంతవరకు నిరాహార దీక్ష చేస్తామని తమ దీక్షను కొనసాగిస్తున్నారు.

# వృద్ధుల వికలాంగుల మహా గర్జనకు మద్దతు తెలిపిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 5 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఆగస్టు 6 న చలో ధర్మపురి...



నియోజకవర్గం కేంద్రానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు వస్తున్నారు కావునవికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ చేస్తూ చేయూత పెన్షన్లన్నీ 2000 వేల నుండి 4000 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూఆగస్టు 6న ధర్మపురి నియోజకవర్గాల చేయూత పెన్షన్ దార్ల సన్నాహక మహా గర్జనను విజయవంతం చేయడం కోసం గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో చేయూత పెన్షన్ మరియు వికలాంగులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్ యం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల మహేంద్ర బరిగేల మహేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రవీందర్ నాయకులు బరిగేల భూమయ్య రాజయ్య నేరెళ్ళ ఆశయ్య అంజయ్య నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...



# 42% శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును చట్టం చేయాలని రాస్తారోకో

వలిగొండ ఆగస్టు 5 ప్రజా గొంతుక ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మద్దెల రాజయ్య సిరిపంగి స్వామి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లుపై బిజెపి పార్టీ నోరు మొదపడలేదని చట్టం చేసేలా కేంద్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకులు ఒత్తిడి చేయాలని లేని పక్షంలో రాజీనామా చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య సిరిపంగి స్వామి మెరుగు వెంకటేశం కూర శ్రీనివాస్ కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి మొగిలిపాక గోపాల్ కర్నెకంటి యాదయ్య కలుకురీ ముత్యాలు దుబ్బలింగం కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య మాధవి గర్దాసు నరసింహ బాల శంకర్ మారయ్య తదితరులు పాల్గొన్నారు..



# తిరుమని సత్తయ్య గౌడ్ మృతి

తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం గౌడ్ పరామర్శమృతుని కుటుంబానికి ఆర్థిక సాయంతోపాటు సానుభూతి తలకొండపల్లి, ఆగస్టు 05(మన సాక్షి గొంతుక :తలకొండపల్లి మండలానికి చెందిన జంగారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం గ్రామస్తుడు తిరుమని సత్తయ్య గౌడ్ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషాద వార్తను తెలుసుకున్న టీఆర్ఎస్ గ్రామ కమిటీ సమాచారం మేరకు, మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తనవంతుగా 3000 ఆర్థిక సాయం అందించారు. అలాగే మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కూడా సందర్శించి, రూ.2000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి పూర్తి మద్దతుగా ఉండేలా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, తిరుపతి ఆంజనేయులు గౌడ్, జనార్దన్ గౌడ్, మీసాల మహేష్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మృతుడికి గ్రామస్థాయిలో పలువురు నాయకులు నివాళులు అర్పించారు.

# గద్దెరేగడిలో యువకుడిపై దాడి: ప్రధాన నిందితుడు అరెస్ట్, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ శశిధర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ మంగళవారం గద్దెరేగడిలోని భవాని రెస్టారెంట్ వద్ద ఓ యువకుడిపై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శశిధర్ రెడ్డి తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే, ఈ నెల 03వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో, గద్దెరేగడికి చెందిన ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్ళాడు. అక్కడ ఉన్న పంగ శ్రీధర్ అనే వ్యక్తి, తనకు మద్యం ఇప్పించాలని హరీష్‌ను కోరాడు. అందుకు హరీష్ నిరాకరించడంతో, పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి హరీష్‌పై దాడికి పాల్పడ్డాడు. వారు హరీష్‌ను చేతులతో, కాళ్లతో తీవ్రంగా కొట్టి, ప్రాణహాని తలపెడతామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పాత నేరచరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ ఏ బొక్కలగుట్ట శ్రీధర్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని సీఐ వెల్లడించారు. పంగ శ్రీధర్ ఏ బొక్కలగుట్ట శ్రీధర్ అనే వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు కాగా అతనిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరిగింది. పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులు కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ హెచ్చరికఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, "ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము" అని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు."పాత నేరస్తులపై మరియు రౌడీ షీటర్ల పై గట్టి నిఘా ఉంచాం. వారి నడవడికలను, కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నాము.అని సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.



# గడప గడపకు బీజేపీ అభివృద్ధిఫలాలుకార్యక్రమం

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిధి.బాలకృష్ణ) ఆగస్ట్:05::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, ధర్మారం గ్రామంలో, పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో, మాధవరెడ్డి అధ్యక్షతన బీజేపీ బూత్ స్థాయి సమావేశం లో భాగంగా గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని మంగళవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం లో భాగంగా, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.బొంగోని సురేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఉద్యమం చేయాలని, బీజేపీ బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ సిద్ధంగా ఉండని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటి గడపగడపన ప్రచారం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊట్ల కొండల్ రెడ్డి, కుందారం బిక్షపతి, ఊట్ల బాలరెడ్డి, తరిగొప్పుల బాలయ్య, కొండూరి లింగయ్య, ఇప్ప మహిపాల్ రెడ్డి, గుడిసె కొమురయ్య మరియు పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# రాగాల ఆనంద్ కు డా.బాబు జగ్జీవన్ రామ్ అవార్డు

హైదరాబాద్ ఆగస్టు 05 ( ప్రజా గొంతుక )

దళిత-బహుజన హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటం చేస్తున్న యువ నేత, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఎంతటి కష్టాన్ని అయినా భరిస్తూ పనిచేసే కమిట్మెంట్ నాయకుడు ఆయన. ఓ వైపు జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా మన్ననలు అందుకుటూ తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ తన జాతి హక్కుల సాధనకై సుధీర్ఘ కాలంగా పోరు బాటలో పయనిస్తున్నాడు యువనేత రాగాల ఆనంద్ కుమార్. మహా ఏంఆర్పిఎస్ నాయకుడిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం అల్లూరి సీతా రామరాజు నగర్ లో రాగాల శ్రీరాములు -పుష్పవతి దంపతులకు జన్మించిన ఆనంద్ కుమార్ చిన్నతనం నుండే అన్యాయాన్ని ఎదిరించే నైజం గలవాడు. బోలా శంకరుడిలా మనసులో ఏది దాచుకోకుండా మాట్లాడే ఆయన ఎదుటి మనిషి ఎంతటి స్థాయిలో వున్నా ముక్కు సూటిగా మాట్లాడి అన్యాయాన్ని ప్రశ్నించే ధీరత్వం గల యువ నేత ఆనంద్. చిన్ననాటి నుండి సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన దళిత-బహుజన ఆత్మ గౌరవ ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యాడు. క్రమానుసారంగా ఉద్యమ నాయకుడు ముత్యపాగ నర్సింగ్ నాయకత్వంలో మాదిగ హక్కుల సాధనకై స్థాపించిన మహా ఏంఆర్పిఎస్ లో రాగాల సుధీర్ఘకాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. సంఘం మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టి తమ ఉద్యమ ఎజెండా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక భూమిక పోశిస్తున్నాడు. డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక మహా ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రస్థానం లో యువ నాయకుడిగా, మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాగాల ఆనంద్ కుమార్ ఉద్యమ ప్రస్థానాన్ని, దళిత-బహుజన చైతన్యంలో ఆయన శ్రమను, త్యాగాన్ని గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ గౌరవ సూచికంగా బాబు




డాక్టర్ :బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక చేసారు. మంగళవారం బహుజన సాహిత్య అకాడమీ కేంద్ర కార్యాలయంలో సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాదక్రిష్ణ చేతుల మీదుగా ఆనంద్ కు అవార్డును అందజేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సామాజిక ఉద్యమాలలో ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేస్తూ యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న రాగాల ఆనంద్ కు అవార్డు రావడం పట్ల మహా ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు,ఆయన శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



# తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గా రెవెల్లి ఓదెలు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు ని ఏకగ్రీవ ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేసిన తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి నూతనంగా ఎన్నికైన రెవెల్లి ఓదెలు మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి%ం%ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొగిలి శేఖర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నడిగడ్డ కుమారస్వామి ఉండాడి వెంకటేష్ మహిళ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుర్ర రజిత తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య మంచిర్యాల జిల్లా నాయకులు రెవెల్లి ఓదెలు ఉండ్రాల సంతోష్ దుగ్యాల రవి కుమార్ ఉండ్రాల సంతోష్ ఉండ్రాల బక్కయ్య కెమసారం సమ్మయ్య జగన్నాధుల సంతోష్ దుగ్యాల రవికుమార్ జగన్నాధుల ప్రభుదేవ్ దుగ్యల సుభాష్ జగన్నాధుల పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాళేశ్వరం అధికారులూ ఎస్ బాస్ అన్న వాళ్లు బోనెక్కాల్సిందే..!

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**




కాళేశ్వరంలో జరిగిన అవకతవకల విషయంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు తప్పులు ఎవరు చేశారు. బాధ్యత ఎవరు వహించాలన్నది కూడా స్పష్టంగా పేర్లతో సహా సూచించింది. ఇందులో రాజకీయ నిర్ణయాల పరంగా కేసీఆర్, హరీష్, ఈటల రాజేందర్ లను పేర్కొన్నారు. అదే సమయంలో వారి నిర్ణయాలను నిబంధనల గురించి ఆలోచించకుండా పాటించిన అధికారులూ కాళేశ్వరంలో నిండా మునిగిపోయారు. అలాంటి వారిలో స్మితా సబర్వాల్ కూడా ఉన్నారు.బోనెక్కబోతున్న "ఎస్ బాస్" అధికారులు.కాళేశ్వరం నిర్మాణంలో నేరుగా పాలు పంచుకున్న. ముఖ్యంగా నిర్ణయాత్మక బాధ్యత ఉన్న అధికారులందర్నీ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ బాధ్యులను చేసింది. ఇందులో నాటి నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషితో పాటు. కేసీఆర్ సీఎంగా ఉన్నంత కాలం సీఎంవోలో నీటి పారుదల శాఖ బాధ్యతలు చూసుకున్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కూడా ఉన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసిన ఇతర ఇంజినీర్ల పేర్లనూ జస్టిస్ ఘోష్ ప్రస్తావించారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే అక్రమాస్తులు కూడబెట్టి.. జైళ్లలో ఉన్నారు. మిగతా వారి సంగతి చూడనున్నారు. స్మితా సబర్వాలే కీలకం.!తెలంగాణ ఏర్పడక ముందు ఉమ్మడి మెదక్ జిల్లాకు కలెక్టర్‌గా ఉన్న స్మితా సబర్వాల్.. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ అభిమానం సంపాదించుకున్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రకటన సమయంలో ఆనందభాష్పాలు రాల్చి ఆమె మీడియాలో హైలెట్ అయ్యారు. కేసీఆర్ దృష్టిని ఆకర్షించారు. ఫలితంగా ఆమెకు నేరుగా సీఎంవోలో చేరిపోయారు. సీఎంవోలో నీటి పారుదల శాఖ మొత్తం ఆమె కనుసన్నల్లో ఉండేది. ఎంతగా అంటే.. హెలికాప్టర్‌లో కాళేశ్వరం పనులను పరిశీలించడానికి వెళ్లేవారు. సాధారణంగా అత్యవసరం అయితే చీఫ్ సెక్రటరీ మాత్రమే హెలికాప్టర్ వాడతారు. కానీ స్మితా సబర్వాల్ కు మాత్రం ఎప్పుడు కావాలంటే అప్పుడు హెలికాప్టర్ రెడీగా ఉండేది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఆమెను పిలిచి ప్రశ్నించింది. అయితే దేనికీ సమాధానాలు సరిగ్గా చెప్పలేదని.. తాను మర్చిపోయానని చెప్పినట్లుగా ప్రచారం జరిగింది.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలు.ప్రభుత్వ సర్వీసులో ఉండి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు స్మితా సబర్వాల్. ఆమెకు టూరిజం శాఖ లాంటి ప్రాధాన్య శాఖ బాధ్యతలు ఇచ్చినా%% ఆమె ప్రతిపాదనలో మిస్ వరల్డ్ లాంటి పోటీల నిర్వహణకు అంగీకరించినా కంచ గచ్చిబౌలి విషయంలో ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేశారు. దీంతో ఆమెపై కేసు కూడా నమోదు అయింది. తర్వాత ప్రభుత్వం ఆమెను ఉన్న పళంగా అప్రాధాన్య శాఖకు పంపించారు. తాను ఐఏఎస్‌ను అన్న సంగతి మర్చిపోయి తాను షేర్ చేసిన ఫోటోను వందల మంది షేర్ చేశారని. వారిపై కేసు పెడతారా అని కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆమె పొలిటికల్ గా వ్యవహరిస్తున్నట్లుగా నిర్ధారించుకుని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.దొరికింది కదా అని దోచుకున్న ఇంజినీర్లుస్మితా సబర్వాల్ నేరుగా ఆదేశాలు ఇస్తూండటం. నిబంధనల గురించి పట్టించుకోవద్దని.. చెప్పింది చేయమని ఇంజినీర్లను హెచ్చరించడంతో వారంతా తమ పని తాము చేసుకుపోయారు. అదే సమయంలో కాంట్రాక్టర్లు తమ అవసరాలను తీర్చడంతో అసలు పట్టించుకోలేదు. ఫలితంగా ఇప్పుడు వారంతా అక్రమాల కేసుల్లో ఇరుక్కుపోయారు. సంపాదించుకున్నదంతా ఏసీబీ పట్టుకుంది. రేపు ఈడీ రంగంలోకి వస్తుంది. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టులో ముందూ వెనుకా ఆలోచించకుండా రూల్స్ పట్టించుకోకుండా ఎస్ బాస్ అన్నవారికి గడ్డు పరిస్థితులు రానున్నాయి.

## అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్



జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ విమర్శలు బీఆర్ఎస్‌లోకి నాయకుల నూతన చేరికలు %-% కడ్తాల్‌లో జోష్ పెరిగిన గులాబీ కూటమి కడ్తాల్, ఆగస్టు 6 (ప్రజా గొంతుక):తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని చూసి ప్రజలు తిరిగి బీఆర్ఎస్ వైపు మొగ్గుతున్నారు అని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు.మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని జైపాల్ యాదవ్ గారు గులాబీ కండువా కప్పి స్వాగతించారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు:గుర్క శ్రీకాంత్ యాదవ్, బాలకృష్ణ, మధు, మహేష్, గణేష్, లింగం, సురేష్, రమేష్, మల్లేష్, మధు, శ్రీరాములు, వంశీ, శ్రీకాంత్, ధనంజయ్, ఆంజనేయులు, నాగరాజు, మహేష్ తదితరులు."ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధం"ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ %-%"అచరణీయ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతోంది. గతంలో బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవన్నీ తుంగలో తొక్కాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు" అని అన్నారు.పార్టీలో జోష్, కార్యకర్తల్లో ఉత్సాహంకెసిఆర్ పాలన, అభివృద్ధి పై విశ్వాసంతోనే నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, ఇది రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి సంకేతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, కృష్ణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శివ యాదవ్, నరసింహ, జైపాల్ రెడ్డి, రమేష్, రాములు, వెంకటేష్, శ్రీకాంత్, చరణ్, బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## వివాహానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఆహ్వానం





పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమైన శంకర్, నవీన్ రెడ్డిషాద్‌నగర్, ఆగస్టు 6 (ప్రజా గొంతుక): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్‌నగర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన సోదరుడి కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శుభలగ్న పత్రికను ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లకు వేర్వేరుగా అందజేశారు.వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

## ముగిసిన టెంకాయల వేలం పాట



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచెర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో చిన్న జాతర శ్రావణమాసం పురస్కరించుకొని జరిగిన టెంకాయ వేలంపాటలో బండవెల్కిచెర్ల గ్రామానికి చెందిన రా కొండ బిచ్చయ్య 2,10,000 రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బాల నర్సయ్య,ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,పర్యవేక్షణాధికారి ఈవో శాంత కుమార్ తెలిపారు.ఈ వేలం కాలపరిమితి 16- 8 -25 నుండి 25- 8 -25 వరకు ఉంటుంది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పాండు శర్మ, దశరథం, దేవాలయ కార్యవర్గం మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలి

ఎంపీడీవో జలంధర్ రెడ్డి వలిగొండ ఆగస్టు 5 ప్రజా గొంతుక ప్రతినిధి మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి మంగళవారం తుర్కపల్లి గ్రామంలో ఇండ్లను పరిశీలించారు అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు అనంతరం అంగన్వాడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు బడి చుట్టూ శుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి



శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయి షాద్‌నగర్, ఆగస్టు 5 (ప్రజా గొంతుక: శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడిన అంజయ్య యాదవ్,"శ్రావణ మాసంలో విగ్రహ ప్రతిష్ఠ చేయడం శుభ సూచకం. భక్తిభావంతో భగవంతుని స్మరించుకోవడం మన ఆధ్యాత్మిక పునాది. స్వామి వారి కృపతో పాడిపంటలు బాగా పండాలి, వ్యాపార రంగం అభివృద్ధి చెందాలి," అని ఆకాంక్షించారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్,నాయకులు లక్ష్మణ్ నాయక్, రంగయ్య గౌడ్, ఒగ్గు కిషోర్, పాపయ్య యాదవ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 06 ఆగస్టు 2025



# రేషన్‌కార్డులపంపిణీ ద్వారా పేదల అభ్యున్నతే లక్ష్యం

తాగునీటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలుఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి మంత్రి శ్రీధర్ బాబురంగారెడ్డి, ఆగస్టు 05 (ప్రజా గొంతుక :తెలంగాణ ప్రభుత్వ విధానాల వల్ల హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య ఉండకుండా చేశామని, గోదావరి నీటిని తీసుకురావడానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలోని మల్లాపూర్‌లోని వైఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ"ప్రతి అర్హ కుటుంబానికి నెలకు సగటున రూ.1,200 విలువైన ఉచిత బియ్యం అందించడం ద్వారా పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.61 కోట్ల 15 లక్షల వ్యయంతో ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తోంది" అని చెప్పారు.పెరుగుతున్న పరిశ్రమలు,ఉద్యోగాల పెరుగుదల "తెలంగాణలో పరిశ్రమలు వేగంగా పెరుగుతున్నాయి. కొత్త పరిశ్రమల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా ముఖ్య ధ్యేయం. ఇప్పటివరకు 65,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా మా ప్రభుత్వానిదే" అని మంత్రి స్పష్టం చేశారు.కుటుంబాభివృద్ధికి మహిళలకు తోడుగా..ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ %-% "రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తాం. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, వ్యాపార శిక్షణలతో మహిళలకు ఆర్థికంగా భద్రత కల్పిస్తున్నాం" అని అన్నారు.లబ్ధిదారులతో సహపంక్తి భోజనంఅనంతరం మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక నేతలు, అధికారులు కలిసి లబ్ధిదారులకు కార్డులు అందించి వారితో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, %ఖఖీ×ణజ% చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, కందుకూరు %=ణూ% రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా





ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్. ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో జేఏసీ ఆధ్వర్యంలో ఐజేయు నూతన జిల్లా కార్యవర్గానికి ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చీటి శ్రీనివాస్ మాట్లాడుతూ, "జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం,ఆరోగ్య కార్డులు,బీమా వంటివి అందించేందుకు కృషి చేస్తాను. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధిలా పనిచేస్తున్నారు. కానీ వారి సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కావడం లేదు. వాటిని అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను," అని అన్నారు.రాయికల్‌కి చెందిన జర్నలిస్టులు ఐక్యతతో ఉన్నందుకు అభినందించిన ఆయన, ఇతర ప్రాంతాల్లో కూడా ఇది ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లె రాము, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, ఇందూరి నరేష్, బూరం లక్ష్మణ్, పెరంబుదూరు శ్రీకాంత్, రాయికల్ ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ ఏ.ఎం. రాజు రెడ్డి, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్, ముజాఫర్, బొంగోని శ్రీనివాస్, సింగని శ్యాంసుందర్, వాసం లింబాద్రి, బొమ్మ కంటి అనిల్ కుమార్, రమాపతిరావు, కిరణ్ రావు, చెలిమల మల్లేశం, గాజుల గంగాధర్, మామిడాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంపిఎస్ ఆవిర్భావ గోడపత్రికను ఆవిష్కరించిన

రాష్ట్ర కార్యదర్శి కోల కరుణాకర్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 05) సూర్యాపేట: పట్టణ పరిధిలో గల 25వ వార్డు ముత్యాలమ్మ గుడి లో మంగళవారం తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ గోడపత్రికను రాష్ట్ర కార్యదర్శి కోల కర్ణాకర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు



రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్ మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 12వ తారీఖున హైదరాబాద్ లకిడికపుల్ కే ఎల్ ఎన్ ప్రసాద్ ఆడిటరియం లో జరగబోయే టిఎంపిఎస్ ఆవిర్భావ సభకు యావత్ తెలంగాణ ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీ ఎత్తున ముదిరాజ్ లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సూర్యాపేట మత్స్యశాఖ చైర్మన్ గుంటి సైదులు ముదిరాజ్ , యాట వెంకన్న , కోలా నాగరాజు, ఈదుల అనంతరాజు , కోల అరవింద్, నూకల నాగరాజ్, సైదులు, కోలా లచ్చాయ, నగేష్,సాగర్,సంతు,పవన్,నాగరాజ్ రవితేజ, మహేష్ తిరుమల్, శివ, కార్తీక్, వేణు, మహేష్, ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యతే లక్ష్యం

పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందడుగు వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్11, 12, 13, 14 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ు ప్రజలతో సమస్యలు తెలుసుకున్న శంకర్‌షాద్‌నగర్, ఆగస్టు5(ప్రజా గొంతుక)షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో వేగం, నాణ్యతే ప్రధానమని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 11, 12, 13, 14 వార్డుల్లో పర్యటించిన ఆయన, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. స్థానిక నేతలైన బాబర్ ఖాన్, అందె మోహన్, ముబారక్, జమ్రుద్ ఖాన్ తదితరులతో కలిసి పలు ప్రాంతాల్లో పరిశీలనలు చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాఠశాల వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే%ౌ%నాణ్యతా ప్రమాణాలు పాటించాలంటూ కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. అనంతరం స్థానిక మహిళలు తీసుకువచ్చిన తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలపై స్పందించి, అవి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులను ఆదేశించారు."షాద్‌నగర్ మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలన్నది నా లక్ష్యం. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నాం," అని ఆయన మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. అంతర్గత రహదారులు, నీటి సరఫరా, విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.అనంతరం గాంధీ విగ్రహం వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే%ౌ% విగ్రహం దిమ్మెను నూతనంగా నిర్మించాలని సూచించారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం అని, అందరూ సహకరించాలని కోరారు.ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, యువ నేత అందె మోహన్, ఇబ్రహీం, ఖదీర్, సాయి, దిలీప్, శ్రీదేవి, చిన్న, ఆర్. కృష్ణ, కొండు యాదయ్య, శ్రీను, రాజేందర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేశాము.



కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం.!రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.! (ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో...పేదల అభ్యున్నతె లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ. 1,200 విలువైన ఉచిత బియ్యాన్ని అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం పాలన సాగుతోందని,అందులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు జారీ చేయాలనే లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని,రాష్ట్రంలో నెలకు రూ.61 కోట్ల 15 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ,పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డుల జారీతో సగటున 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.గతంలో మా ప్రభుత్వం కృష్ణా నీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేసిందని,ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు.ఈ ప్రాంతానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రేషన్ కార్డులు అందించడం నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారిని కూడా త్వరలో గుర్తించి కార్డులు ఇస్తామని,వడ్డీ లేని రుణాల పథకంతో మహిళలకు కోట్ల రూపాయలు కేటాయించి,వారికి వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించి ఇందిర మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.అనంతరం నియోజకవర్గంలోని మహేశ్వరం,బాలాపూర్ మండలాల వారికి మంత్రి రేషన్ కార్డులు పంపిణీ చేసి,లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,తుఫిడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య,కందుకూరు ఆర్డీవో రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు...




# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ప్రతినిధి, ఆగష్టు 05 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం తారానగర్ లోని "శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ" తల్లి ఆలయంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అంగ రంగ వైభవంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఊరేగింపును కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో %బూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గౌరవ అధ్యక్షులు సోమయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, గౌరవ అధ్యక్షులు మేకల కృష్ణ, ప్రణయ్ ముదిరాజ్, బయ్య మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, పిల్లి అనిల్, రవి, నవీన్ గౌడ్, విలేజ్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,ప్రతినిధి, ఆగష్టు 05 (ప్రజాగొంతుక) : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ కి చెందిన లోకం గోపీనాథ్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సిఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, %వీణ% ఇబ్రహీం, మల్లేష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 05 (ప్రజాగొంతుక) : శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి బోనాల సందర్భంగా తారానగర్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కమిటీ సభ్యులు రామచందర్, వీరేశం గౌడ్, మాణిక్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం బాగుకోసం ఆశా కార్యకర్తలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆశా కార్యకర్తలకు కుల్కచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ సన్నాహక సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా,ఫైలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ జ్వరాలు, దోమకాటు వల్ల వస్తాయని అన్నారు.అలాగే నీరు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్ జ్వరం (డయేరియా) నీళ్ళ విరేచనాలు (డీసెంట్రీ) బంక విరేచనాలు (గాస్ట్రో ఎంట్రైటీస్) అతిసార వ్యాధి మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా తప్పకుండా పాటించేలా ఆశా కార్యకర్తలను కోరారు.వర్షం పడ్డప్పుడు గుంతలలో నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల దోమలు,లార్వాలుగా ఆ తర్వాత గుడ్లుగా అనంతరం దోమలుగా రూపాంతరం చెంది వాటిని అభివృద్ధి చేసుకుంటాయి.అలా కాకుండా ఉండాలంటే గుంతలను ఎప్పటికప్పుడు మట్టితో కప్పి జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలిపారు. ముందే వర్షాకాలం కాబట్టి తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,ఆశా కార్యకర్తలు ఉన్నారు.



# పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లు అందజేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి,ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజాగొంతుక) : చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి పారిశుధ్య సూపర్ వైజర్లతో కలిసి,పీపీఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటిని ఈ రోజు పారిశుధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య సూపర్ వైజర్ లు కనకరాజు, మహేష్, ఆగమయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మిస్తాం



సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.నేడు చౌటుప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు,యాదాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ కి బలమైన పునాదులు ఉన్నాయని,తాత్కాలికంగా కొన్ని ఒడిదుడుకులు ఎందుర్కొన్నప్పకి వాటన్నింటినీ తట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వెళ్తామని అన్నారు.సీపీఐ పార్టీకి ఈ జిల్లాలో అనేక త్యాగాలు చేసిన చరిత్ర ఉందని, అదే స్పూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో అనేక సమస్యలు కొట్టుమిట్టడుతున్నాయని పెండింగ్ ప్రాజెక్టు కు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని. ప్రభుత్వం ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయాలని లేని యెడల సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఎఐయఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్, టంగుటూరు రాములు, కుంటి పాపయ్య,సింగపంగ బుచ్చయ్య, రోషణగారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ ఇంటర్మీడియట్ కళాశాలను తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్



ప్రజా గొంతుక ప్రతినిధి(మల్దకల్)ఆగస్టు 5 మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్ , జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ ఆఫీసర్ హృదయ రాజు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో అడ్మిషన్లు మరియు అధ్యాపకుల హాజరు మరియు విద్యార్థుల హాజరు శాతాలను మరియు పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా అడ్మిషన్లు పెంచడానికి గత కొన్ని సంవత్సరాల నుండి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులపై మరియు ఇతర కళాశాలలో చేరి అక్కడ వసతులు పడక తిరిగి వస్తున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని కళాశాలలో చేరే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా వారు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం డైరెక్టర్ ఇంటర్మీడియట్ విద్య కృష్ణ ఆదిత్య గారి ఆదేశాలు అందరూ పాటించాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలకు అభివృద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. మరియు విద్యార్థుల ఆపార్ ఐడి కార్డులను అప్డేట్ చేయించాలని అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు అందరూ అప్లై చేసే విధంగా చూడాలని మరియు కళాశాల స్టాఫ్ వివరాలను వెబ్సైట్లో తప్పులు లేకుండా పంపించాలని సూచించారు. అదేవిధంగా ఇంకా కళాశాల అభివృద్ధి కొరకు అవసరమైన నిధులు రాబట్టడం కోసం మరియు ల్యాబ్ సౌకర్యాల కోసం అవసరమైన నిధుల కోసం రిక్వైర్మెంట్ వెంటనే కమిషనర్ గారికి పంపవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను విద్యార్థులలో ఎంసెట్ మరియు నీట్ తరగతులకు ఉపయోగపడే విధంగా ఉపయోగించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జి కృష్ణ మరియు అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, మాధురి రాఘవేందర్, నీలవేణి సుధాకర్, శ్రీకాంత్, బాలకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కరట్లపల్లి.భవాని శంకర్ భువనగిరి జిల్లా కేంద్రంలోని బిసి కళాశాల హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి.ఆగస్టు 11,12,13వ తేదీల్లో భువనగిరిలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ చదువుతు పోరాడు, చదువుపై పోరాడు నినాదంతో ముందుకెళ్తుందన్నారు. విద్యార్థుల సమస్యలపై నికరంగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న అతిపెద్ద సంఘమన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణం చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. నూతన విద్యా విధానం వల్ల విద్యను పూర్తిగా ప్రయివేటీకరణ చేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకొచ్చి 24 నెలలవుతున్నా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శిక్షనా తరగతులకు 300 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారన్నారు. 11వ తేదీన భువనగిరి ర్యాలీ ఉంటుందన్నారు. 12,13వ తేదీల్లో శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. తరగతులో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం రాబోయే రోజుల్లో నిర్వహించే కార్యక్రమం రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ కార్యదర్శి గోల్కొండ సతీష్, కమిటీ నాయకులు అరవింద, అభిషేక్,అభినవ్, శివ, మచ్చగిరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు






# పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన హరీష్ రావు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు ఆగస్టు 5,తెలంగాణ భవన్ లో రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఈరోజు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వీక్షించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ ,మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా, పటాన్చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, బీఆర్ఎస్.వి యూత్ నాయకులు చిన్న, మేరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, తెల్లాపూర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అందెల నివాసానికి హర్యానా మాజీ గవర్నర్ దత్తన్న

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. అందెల శ్రీరాములు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ..ఇటీవల హర్యానా గవర్నర్ పదవీ విరమణ పొందిన బండారు దత్తాత్రేయ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు మానవ మనుగడకు ప్రమాదం

: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం హృదయ రాజుపి ఎన్ ఎమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలుజోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక/ఆగస్టు 5

మాదకద్రవ్యాల వాడకం మానవ మనుగడకు ప్రమాదకరమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు జిల్లాస్థాయి లో నేటి యువత - మాదకద్రవ్యాలు - నివారణ చర్యలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత ముందు బాగాన ఉండాలన్నారు. ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో 84 మంది విద్యార్థులు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరారెడ్డి, అధ్యాపకులు అఖిలారెడ్డి, పవన్ కుమార్, ఖలీల్, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆశన్న, జిల్లా నాయకులు తిమ్మప్ప, నరసింహ, ఏలియా పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 06 ఆగస్టు 2025



## మంత్రి శ్రీధర్ బాబు కి ఘన స్వాగతం పలికిన.. పారిజాత నరసింహారెడ్డి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి (మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ వైబీఆర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



బి కె ఎం యు జిల్లా ఉపాధ్యక్షురాలు మరీదు ఈశ్వరమ్మ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్: 2023 ఎన్నికలలో వాగ్దానాల ద్వారా అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి కె ఎం యు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మరీదు ఈశ్వరమ్మ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కి అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికుల మహిళలందరికీ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని ఉపాధిహామీ ఎన్ఆర్ఈజీఎస్ లో పనిచేసిన వారే అర్హులనే ప్రభుత్వ నిబంధనలో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ 6000 ఇవ్వాలని , ప్రస్తుతం పెన్షన్ లబ్బిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ 2000 రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ద్వారా 4000 పెంచడం, ?3,000 వికలాంగులకు పెన్షన్ 6000 రూపాయలు పెంచటం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి పెన్షన్ పెంచిన మొత్తం విడుదల చేయుటకు ప్రభుత్వం తక్షణమే హామీ ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు ప్రజాపాలన సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులతో సహా అర్హులైన వారందరికీ ఒకే విడత లో ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి స్థలం సమకూర్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. సహజ అసహజ ప్రమాదాలకు గురై మరణించిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 5 లక్షల చెల్లించే విధంగా బీమా పథకం ప్రభుత్వం అమలు చేయాలని, పని దొరకని సమయంలో కూలి డబ్బులు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూలి భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 40 వేలు ఇవ్వాలని కోరారు. పోడు సాగుదారులపై ఫారెస్ట్ పోలీసుల వేధింపులను నిలుపుదల చేసి పోడు సాగుదారులందరికీ అడవి హక్కుల చట్టం ద్వారా హక్కులు కల్పించాలని కోరారు. గ్రామాలలో ప్రభుత్వం భూమి గుర్తించి భూమిలేని కుటుంబాలకు భూ పంపిణీ చేయాలలని పేద ప్రజలందరికీ నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లు చేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు, ఏ ఐ కె ఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు చిరునోముల సిపిఐ గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు సంకెళ్లు వేశారు: మంత్రి శ్రీధర్ బాబు



బీఆర్ఎస్ నేతలు.. పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీని అడ్డుకునే కుట్రకాంగ్రెస్ నేతల తిరుగుబాటుతో తోక ముడిచిన మాజీమంత్రి అనుచరులుమల్లాపూర్ వైఎఆర్ కన్వెన్షన్ లో పేదలకు సన్నబియ్యంతో బువ్వ పెట్టిన కేఎల్ఆర్. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా హౌస్ అరెస్టులు చేసిన సంగతి మాజీ మంత్రి సబిత మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. మహేశ్వరం నియోజకవర్గంలో 12 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అనుచరులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాసేపు సృష్టించారు.ప్రతీగా కేఎల్ఆర్ జిందాబాద్.. సబిత గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వెనుదిరిగారు.ఎన్ని అడ్డంకులు ప్రతిపక్షాలు సృష్టించినా... పేదలకు ఇచ్చిన హామీలు, రేషన్ కార్డుల పంపిణీని కచ్చితంగా కొనసాగించి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదలకు రెండేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం సంతోషం అన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లు ఎదురు చూసినా పేదలకు ఒక్క సంక్షేమ పథకం అందలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే పేద ప్రజలు బీఆర్ఎస్ నాయకులపై తిరగబడే పరిస్థితి వస్తుందని లక్ష్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీలు, జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మండలం లో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య మధిర మండలంలోని ఆత్కూరు గ్రామంలో పత్తి పంట పరిశీలించడం జరిగింది. ఆత్కూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో నానో యూరియా మరియు నానో డి ఎ పి గురించి అవగాహన కల్పించడం జరిగింది.దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా మరియు నానో డి ఎ పి వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను నానో యూరియా వాడటం వలన పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని నానో యూరియాను ఎంపిక చేసిన కలుపు మందులలో కలిపి పిచికారి చేయవచ్చునని రైతులకు వివరించడం జరిగింది.రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 8 నుండి 10 పెట్టుకోవాలని మరియు ఉధృతిని బట్టి పురుగు మందులను వేప నూనె తో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారి టీ.జిష్ణు మరియు రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా



: ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్.ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్‌రాయికల్, ఆగస్టు 5:జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో జేఏసీ ఆధ్వర్యంలో ఐజేయు నూతన జిల్లా కార్యవర్గానికి ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చీటి శ్రీనివాస్ మాట్లాడుతూ, “జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం,ఆరోగ్య కార్డులు,బీమా వంటివి అందించేందుకు కృషి చేస్తాను. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధిలా పనిచేస్తున్నారు. కానీ వారి సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కావడం లేదు. వాటిని అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను,” అని అన్నారు.రాయికల్‌కి చెందిన జర్నలిస్టులు ఐక్యతతో ఉన్నందుకు అభినందించిన ఆయన, ఇతర ప్రాంతాల్లో కూడా ఇది ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లె రాము, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, ఇందూరి నరేష్, బూరం లక్ష్మణ్, పెరంబుదూరు శ్రీకాంత్, రాయికల్ ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ ఏ.ఎం. రాజు రెడ్డి, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్, ముజాఫర్, బొంగోని శ్రీనివాస్, సింగని శ్యాంసుందర్, వాసం లింబాద్రి,విజయ్, కిరణ్ రావు,ప్రవీణ్, అనిల్ , దుగ్యాల రమాపతి రావు, లక్ష్మణ్, గంగాధర్, సంజీవ్, శ్రీనివాస్, మల్లేశం , వెంకటేష్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



## సిజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 05 (ప్రజాగొంతుక) : వర్షాకాలంలో వచ్చే సిజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలో చందానగర్ మున్సిపల్ కమిషనర్ శశికళ శానిటేషన్ ఎంటామాలజి అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు..చందానగర్ వేముకుంట కాలనీలో పాదయాత్ర చేపట్టారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. రోడ్లపై, ఇళ్ల ముందు చెత్త వేయకుండా, స్వచ్ఛ పారిశుద్ధ్య ఆటోలలోనే చెత్తను వేయాలని ప్రజలను కోరారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు రాకపోతే లేదా ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. చెత్త పేరుకుపోతే %+ఎవీజ% ఆన్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వచ్ఛ హైదరాబాద్ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవింద్రర్ రావు, లక్ష్మినారాయణ గౌడ్, అక్బర్ ఖాన్, యుసుఫ్ ఖాన్, కాలనీ నరేంద్ర భళ్లా స్థానిక నాయకులు శానిటేషన్ అధికారులు రవి కుమార్, ఏసిపి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో.. ప్రోటోకాల్ వివాదం

సభ ప్రాంగణంలో నుండి దిగిపోయి.. ధర్నాకు దిగిన మాజీమంత్రి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో ప్రొటోకాల్ వివాదం..మల్లాపూర్ లో రసాభాసగా మారిన రేషన్ కార్డుల పంపిణీ..ప్రభుత్వ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించని అధికారులు..ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డినిఅవమానించారని ఆగ్రహం... అధికారుల తీరును ఖండిస్తూ ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులు..బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనతో బిత్తరపోయిన మంత్రి శ్రీధర్ బాబు..రేవంత్ రెడ్డి డౌన్..డౌన్ అంటూ నినాదాలు చేసిన గులాబీ శ్రేణులు..గులాబీ శ్రేణులపై పోలీసులు చేసిన లాఠీ ఛార్జ్ ను తీవ్రంగా ఖండించిన సబితాఇంద్రారెడ్డి..నిరసనగా సభా వేదిక పైనుంచి దిగి వెళ్లిపోయిన సబితాఇంద్రారెడ్డి... దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం కాంగ్రెస్ పార్టీ,..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పరామర్శ



ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 5 జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరిపెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ నాగరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థి అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ వారి వెంట మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి బి అర్ ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు మాజీ సర్పంచ్ నందయ్య నాయకులు అజయ్ కుమార్ సాగర్ శేఖర్ అస్లం తదితరులు ఉన్నారు.

# గండోరి గట్ట గిరిజనులపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని గండోరిగట్ట గ్రామానికి చెందిన గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు దాడి చేయడం దారుణమని, దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. దాడి ఘటనలో గాయపడి ములకపాడు ప్రాథమిక వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు. గిరిజనులకు చెందిన భూములలో పత్తి పంటను ధ్వంసం చేశారని ఫారెస్ట్ అధికారులపై సిపిఎం పార్టీ నాయకులు మాజీ ఎంపీ మిడియం బాబురావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ కు ఫిర్యాదు చేయడానికి గిరిజనులు ఐ టి డి ఏ కు వెళ్లి వచ్చారు. ఈ నేపథ్యంలోనే అదే రోజు సాయంత్రం మరలా ఐటీడీఏ పీవోను కలిసేందుకు వెళ్లాలని గ్రామస్తులు నిర్ణయించుకోగా.... ఐదు గంటల సమయంలో గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు దాడి చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో ఫారెస్ట్ అధికారులు గిరిజనులపై దాడి చేయడం దారుణమని అన్నారు. ఐటిడిఏ పిఓ వద్దకు వెళ్లి మా భూములలో పత్తి మొక్కలు పీకేసారని గిరిజనులు వినతి పత్రం ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. పర్ణశాల సెక్షన్ సౌత్ బీట్. కంపార్ట్మెంట్ నెంబర్ 58-59 లో గడ్డోరుగట్టకు చెందిన గిరిజనలు 2005 నుంచి సాగులో ఉన్నారని, వారి మీద పోడు కేసులు ఉన్నాయని కొంతమంది మీద ఆరు కేసులు దాకా ఉన్నాయి. అయినా ఆ భూమి లోకి వెళ్లొద్దంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు గురి చేయటం, దాడి చేసి ఆడవారిని కూడా కొట్టడం, ఫోటోలు తీయకుండా సెల్ ఫోన్ లు లాక్కుని వెళ్లడం, మొక్కలు పీకేయటం చేస్తున్నారని ఐటీడీఏ పీవో కి కంప్లైంట్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే మళ్లీ దాడి చేయడం దారుణమని వారన్నారు. ఈ సంఘటన ను ఐటీడీఏ పీవో పరిశీలించి దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై సుమోటోగా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇట్లాంటి అక్రమ దాడులను సిపిఎం పార్టీ ఖండిస్తుందని, గిరిజనులకు అన్ని విధాల సిపిఎం పార్టీ అండగా ఉంటుందని యలమంచి వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, గడ్డారిగట్ట గ్రామస్తులు కుంజా జోగయ్య, మిడియం తులసమ్మ, సోడి రమణ, కణితి జయమ్మ , కురసం గోపాల్, మడకం తిరుపతమ్మ, మట్ట నరసింహారావు, మడకం జోగయ్య, మీడియం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎనగంటి తండాలో 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం ఎనగంటి తండా గ్రామంలో నారాయణపురం మండలం చిమిర్యాల,లచ్చమ్మ గుడెం గ్రామాలలోమంగళవారం రోజున ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి నూతన విద్యుత్ 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలోతాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికలాంగుల చేయూత మహాసభను విజయవంతం చేయండి



ఉమ్మడి జిల్లా ఇన్చార్జి వైకే విశ్వనాథ్ మాదిగ ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 5 హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆగస్టు 7న జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి వైకే విశ్వనాథ్ పిలుపునిచ్చారు మండల కేంద్రంలో మండల ఇన్చార్జి మామిడి భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ వై కే విశ్వనాథ్ మాదిగ మరియు హన్మకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై వికలాంగుల చేయూత మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న హాసన్పర్తి మండలం చింతగట్టులో ఏంటీఆర్ గార్డెన్స్ లో జరిగే వికలాంగులు చేయుత పెన్షన్ దారుల జిల్లా మహాసభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై వికలాంగుల పెన్షన్ దారులతో మాట్లాడతారని వికలాంగులకు 4016 రూ.నుండి 6000 రూ.ల వరకు ఒంటరి మహిళలకు 2016 నుండి 4016 రూ.వరకు పెంచాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పెన్షన్లు పెంచకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వం పెన్షన్లు పెంచే వరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులు అందర్నీ ఐక్యంచేసి పెన్షన్లు పెంచే వరకు పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాదిగ ,మండల కో ఇన్చార్జి మారేపల్లి చిరంజీవి మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కనకం మాదిగ ,సురేంద్ర మాదిగ, విలాంగుల కమిటీ గ్రామ అధ్యక్షులు జలుగూరి మహేష్, మాదిగ ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు

# మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



శ్రీనివాసునికి 108 కలశ అభిషేక మహోత్సవం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 05) సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవ కార్యక్రమాలు మంగళవారం తో ఘనంగా ముగిశాయి. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు సాయంత్రం తో ముగిసాయి. యాగశాలలో ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు మూల మంత్ర హోమములు యజ్ఞచార్యులు హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. తదనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 108 కలశములతో పాలు పెరుగు తేనె నెయ్యి పండ్ల రసాలు ఇతర సుగంధ ద్రవ్యములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించి యజమానులకు పవిత్ర మాలలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు సంకర్షణచార్యులు శ్రీహరిచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు రాఘవాచార్యులు రామానుజాచార్యులు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లుప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్నప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 05) సూర్యాపేట:తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావజ్జీవితం అంకితం చేసిన త్యాగశీలి, తెలంగాణ భావజాల వ్యాప్తికై నిరంతరం శ్రమించిన నిత్యకృషివలుడు, సంబండ వర్గాలను ఏకీకృతం చేసి 60 సంవత్సరాల స్వప్నాన్ని సాకారం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఆగస్టు 6 ను ఘనంగా నిర్వహించాలని మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో సకలజనుల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం కోసం సకల జనులు, విద్యార్థులు ఉవ్వెత్తున పోరాడుతూ మా బలిదానాలతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందేమోననే ఆశతో యువత బలిదానాలకు సిద్ధమవుతుంట్నేనం కలిగి, మంచి చెడులు బోధించే మనం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడదామంటే వద్దని వారించి, సమైక్య వాదమే మా అజెండా అని స్వరాష్ట్రం వద్దని వ్యతిరేకించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను నిట్టనిలువున చీల్చి 07 ఆగస్టు 2011 న సిల్వర్ జూబ్లీ కాలేజీ, హబ్సిగూడ, హైదరాబాద్ వేదికగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి. యు. టి. యఫ్.) ఏర్పాటు చేయడం జరిగింది. నాడు స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా, నేడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే అజెండాగా ముందుకు పోతూ నేటికి 14 వసంతాలు పూర్తి చేసుకుని 15 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని జిల్లాల, మండల కేంద్రాల్లో మన సంఘం జెండా ఎగురవేయాలని ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



రామినేని వెంకటేశ్వర్లు
రాష్ట్ర అధ్యక్షులు



లచ్చుమల్ల వెంకన్న
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# అచ్చంపేటలో ఘనంగా బోనాల వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక శ్రీ భ్రమరాంబిక దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల ఉత్సవంలో వందలాది మంది మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకొని, డప్పుల సప్పురతో పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి తల్లికి బోనాలు సమర్పించారు. ఉత్సవంలో భాగంగా ఘనాలు, పోతురాజుల విన్యాసాలు, శివపార్వతుల వేశదారణలు జనసామాన్యాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. కోట మైసమ్మ తల్లికి, భ్రమరాంబిక అమ్మవారికి, బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి, అక్కడినుండి భక్తులు పెద్ద ర్యాలీగా బయలుదేరి పోచమ్మ తల్లిదేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని భ్రమరాంబిక దేవాలయ కమిటీ అధ్యక్షుడు పోకల శ్రీధర్, కోశాధికారి కేతేపల్లి వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అంగిరేకుల రమాదేవిలు, ఇతర సభ్యులు సమీక్షించి విజయవంతంగా నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ం బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ం ఈ వేడుకలో పాల్గొనడం గమనార్హం.పట్టణమంతా పండుగవాతావరణంతో కాంతిమంతంగా మారింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 06 ఆగస్టు 2025

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**తిరుమలాయపాలెం మండలం అభివృద్ధి నా బాధ్యత.46 కోట్లతో మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు.**

**తిరుమలాయపాలెం మండలం అభివృద్ధి కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్**



తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూవారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఒక విడత మంజూరు చేశామని, మరో 3 విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించనున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రేషన్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 5 లక్షల 17 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే విచారించి మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం లబ్ది సైతం చేకూరుతుందని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల సంతోషం చూస్తే చాలాసంతృప్తి లభిస్తుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తిరుమలాయపాలెం రైతు వేదిక ఎదురుగా నిర్మాణంలో ఉన్న తోట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇంటిని, మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. లబ్దిదారుని ముఖంలో సంతోషాన్ని చూసి అభినందించారు. వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, విద్యుత్ శాఖ చింత మల్ల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి ఏ ఇ ప్రఫుల్ల కుమార్ తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్ లూథర్ , ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి అశోక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ నల్లమల్ల ప్రతాప్ పోట్ల కిరణ్ మిర్యాల విక్రం రెడ్డి వెన్న బోయిన సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, గుండెబోయిన ముత్తయ్య, మోరపాక నాగయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి మోరపాక నాగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్ సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కొమ్మటి నాగేశ్వరరావు పులు గుజ్జు వెంకటస్వామి ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు గోకినపల్లి సరోజన పి వై ఎల్ డివిజన్ నాయకులు పరిక పల్లి మధు తదితరులు పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి

ప్రజా గొంతుక //హత్నూర ఆగస్టు // హత్నూర నుండి దౌల్తాబాద్ వెళ్ళే ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు కావడంతో నిత్యం రహదారి గుండా వెళ్ళే వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక యువకులు ఈ విషయాన్ని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ రహదారిపై గతంలో ఎంతో మంది వాహనదారులు ప్రమాదానికి గురై ప్రమాదాలు జరిగాయన్న విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీధర్ రెడ్డి తాత్కాలిక మరమ్మతులు చేయించి ఇకముందు ప్రమాదాలు జరగకుండా వాహనదారుల బాధలను తన బాధగా భావించి మానవత్వాన్ని చాటుకున్న హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం

**అర్హులకు నిత్యావసర సరుకులు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందిఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంరాజేంద్రనగర్,**



ఆగస్టు 5 (ప్రజా గొంతుక):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద మెట్రో క్లాసిక్ గార్డెన్లో మంగళవారం నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, "అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా మంజూరు చేసి, నిత్యావసర వస్తువులు అందించడమే లక్ష్యం" అని అన్నారు.ప్రస్తుతం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 8614 రేషన్ కార్డులకు అప్రూవల్ వచ్చినట్టు పేర్కొన్న ఆయన, మంగళవారం ఒక్కరోజే 537 కార్డులు పంపిణీ జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట్ మండలాల తహసీల్దార్లు, స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆనందం నెలకొంది.

## ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిచేయాలి ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆగస్టు 15 నాటికి ప్రతి మండలంలో కేటాయించిన లక్ష్యాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ కావాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ లో ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటున్న కాంగ్రెస్.. సమత ప్రకాష్



**మంచి పని చేస్తుంటే.. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకుంటున్నారు సమతా ప్రకాష్** (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ లో.. మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ నేతలు.. పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీ అడ్డుకునే కుట్ర కాంగ్రెస్ నేతలు తిరుగుబాటుతో తన అనుచరులతో.. బయటికి వెళ్లిపోయిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా హౌస్ అరెస్టులు చేసిన సంగతి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మర్చిపోయినట్లుంది అని సమత ప్రకాష్ ఎద్దేవా చేశారు మహేశ్వరం నియోజకవర్గంలో 12 వేయిల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పేదవాళ్లకు అందజేస్తుంటే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనుచరులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాసేపు సృష్టించారు. ప్రత్యేకగా కేలార్ జిందాబాద్ సబితా గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేయడంతో నాయకులతో వినుదీరిగేనా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా పాలనలో పేదలకు రెండేళ్లలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో సంతోషం గా ఉందని అలాగే ఉచిత కరెంటు 500 కే గ్యాస్ ఫ్రీ బస్సు లాంటి మంచి పథకాలు పెడుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తట్టుకోలేక నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని తెలియదా... అని మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ ఘాటుగా విమర్శించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల లో అభివృద్ధి కార్యక్రమాల పై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సూర్యాపేట జిల్లా అధికారులతో సమీక్ష

**ప్రజా గొంతుకన్యూస్ హుజూర్ నగర్**

కోదాడ,హుజూర్ నగర్ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం.ఎత్తిపోతల పథకాలపై ముగిసిన సమీక్ష.లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రశ్న లేదునిర్దేశించిన సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలిలిఫ్ట్ ఇరిగేషన్ ల భూ సేకరణకు అందరూ సహకరించాలిలిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలిచెరువులలో ఆక్రమణలు తొలగించి ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశంగత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్లను నిర్లక్ష్యం చేసిందిరెండు నియోజక వర్గాలలో పాత లిఫ్టుల,కాలువలు నిర్మాణం చేపట్టండి.లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల భూసేకరణ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నాం జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్హుజూర్ నగర్,కోదాడ లలో ఆగస్టు 15 న మోడల్ బస్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన కోదాడలో 9 కోట్ల 44 లక్షలు,హుజూర్ నగర్ లో 2కోట్ల 2 లక్షల రూపాయల వ్యయంతో మోడరన్ బస్ స్టేషన్ల నిర్మాణంయంగ్ ఇండియా రెసిడెన్సియల్ పాఠశాలలు నిర్మించనున్నగడ్డిపల్లి, చిలుకూరు రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలికోదాడ,హుజూర్ నగర్ 2 నియోజక వర్గాలలో ఆర్ అండ్ బి రోడ్లు,బ్రిడ్జ్ లు, కమ్యూనిటీ హాల్స్,గెస్ట్ హౌస్ ల పై సమీక్షించిన మంత్రిరాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి- పద్మావతిసూర్యాపేట జిల్లా బ్యూరోభారతశక్తి ఆగస్టు05కోదాడ హుజూర్ నగర్ నియోజక వర్గాలలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందన్నారు.ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందన్నారు.మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు.పులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారుపాలకీడు మండలంలో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు కి పరిశీలించాలని అధికారులకి సూచించారు బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారు.నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు.మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు.బూరుగడ్డ చెరువు సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు.కోదాడ, హుజుర్ నగర్ లలో ఆధునికరణ బస్టాండ్ లకి పంద్రాగస్ట్ రోజున శంకుస్థాపన.కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు.గరిడేపల్లి, నేరేడు చర్ల, మేళ్లచెరువు బస్టాండ్ లలో పరిశుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలని కోదాడ- జానపాడు వయా మఠంపల్లి, నేరేడుచర్ల నుండి జానపాడు,చెన్నాయి పాలెం, యాత వాకిళ్ల, గానుగబండ, మోతే మండలం సిరికొండ లకి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని పలువురు సూచించగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గడ్డిపల్లి,చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీయల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలి.హుజూర్ నగర్ నియోజకవర్గంలో 315.10 కోట్లతో 16 రోడ్ల పనులు 407.4 కి మి లు నిర్మిస్తున్నామని 46.70 కోట్లతో 6 బ్రిడ్జి లు నిర్మిస్తున్నామని, హుజూర్ నగర్ లో 8 కోట్లతో ఆర్ %c% బి గెస్ట్ హౌజ్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 20.44 కోట్లతో 10 రకాల పనులు నిర్మిస్తున్నామని,పాలకీడు,చింతలపాలెం లో ప్రభుత్వ కార్యాలయాలు అలాగే కోదాడ నియోజకవర్గంలో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మి లు నిర్మిస్తున్నామని,8కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నామని అనంతగిరి లో 43కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులను 12.97కోట్లతోనిర్మిస్తున్నామని కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్య ఎస్ఈ సీతారామయ్య వివరించారు.గడ్డిపల్లి,చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేస్తేనే పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయుటకి అవకాశం ఉంటుందని అలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు







## అయ్యాఎమ్మెల్యేసంజయ్5 రూపాయల అన్నపూర్ణ క్యాంటీన్ ఎక్కడ..?

అబద్ధాలు మానుకోండి... అభివృద్ధికి అందరితో కలిసి రండి ఎమ్మెల్యే సంజయ్.ప్రజా గొంతుక ప్రతినిధి కోరుట్ల కోరుట్ల పట్టణంలో మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి వ్యాపార చేసుకునే వారి కోసం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేశారు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ముగిశాక ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదు రూపాయల భోజనం అన్నపూర్ణ క్యాంటీన్ ను ఎందుకు మూసివేశారని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు... ఈ ఐదు రూపాయల భోజనం తింటున్నది తెలంగాణ ప్రజలే కదా ఇతర రాష్ట్రాల ప్రజలు కాదు కదా ఎందుకు బంద్ చేశారో సమాధానం చెప్పాలన్నారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించి ఎన్నికల ముగిసాక మూసి వేయించారన్నారు దీనిని ప్రజలు గమనించాలని కోరారు రూరల్ డెవలప్మెంట్ లో భాగంగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను హైదరాబాదుకు తరలించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు ప్రజల సౌకర్యార్థం ఫిల్టర్ బెడ్ ని ఏర్పాటు చేస్తే అందులోని మిషనరీస్ ను కూడా అమ్ముకున్న మీరు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు 1989 నుండి జువ్వాడి కుటుంబం రాజకీయాల్లో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు కానీ మీరు 2009లో రాజకీయాల్లోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోయి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి దేవస్థాన ఆలయ చైర్మన్ గా పని చేసిన గొప్ప వ్యక్తి గురించి ఏ రాజకీయం చేశాడని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు సబబు కాదన్నారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి అంటే ఆటో వెటర్నరీ కళాశాల ఇటు పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ రత్నాకర్ రావు దేనన్నారు గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2166 మెట్రిక్ టన్నుల యూరియాను అదనంగా సప్లై చేయడం జరిగిందన్నారు అవగాహన లేనితనంతో మాట్లాడడం తగదని ఇప్పటికైనా గడిచిన 10 సంవత్సరాలలో మీరు చేసిన దానికంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే మీ కంట రెట్టింపు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళ బొల్లి కబుర్లు పక్కన పెట్టి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు కొనరావుపేట రైతు సబ్ స్టేషన్ గురించి విద్యాసాగర్ రావు ను అడిగితే మీరు నాకు ఊరికనే ఓటు వేశారా డబ్బులు ఇస్తే వేశారు కదా నేను మీకు పని ఎందుకు చేయాలని అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు విద్యాసాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల వ్యవధిలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని లేదంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానన్న మాట వాస్తవం కాదా కొండ్రికల్ల బ్రిడ్జి నిర్మాణం కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన మీరు ఎన్నికల్లో గెలిచాక బ్రిడ్జి ప్రస్తావని తీసుకురాకుండా కాలం వెళ్ళదీసిన మాట వాస్తవం కాదా కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఇది ప్రజలందరికీ తెలుసునన్నారు పూడూరు కాది పోడు భూములను అక్రమంగా పార్టీ నేతలకు అమ్ముకుంటే విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు కాలేశ్వరం ప్రాజెక్టులో విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ వల్ల ప్రాజెక్టు పగుళ్లు రావడానికి మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కారణం కాదా అని ప్రశ్నించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఏ పదవి ఉందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు మీరు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం అని ప్రశ్నించారు జువ్వాడి కుటుంబం గత 17 సంవత్సరాలుగా ఏ పదవి లేకుండా ప్రజా క్షేత్రంలో ఉంటూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు వారు స్థానికులు కాదు అని మాట్లాడడం తగదన్నారు...ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్,కోరుట్ల మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల అక్షయ్, తోకల నవీన్, డానియల్, రిశ్వంత్,విజయ్, అజయ్, సాగర్,తదితర నాయకులు పాల్గొన్నారు...





## మాదకద్రవ్యాలుమానవ మనుగడకు ప్రమాదం.

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారియం.హృదయ రాజు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. మాదకద్రవ్యాల వాడకం మానవ,మనుగడకుప్రమాదకరమనిజిల్లాఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయరాజుపేర్కొన్నారు. ప్రజానాట్యమండలిఆధ్వర్యంలోమంగళవారం జిల్లా కేంద్రంలోనిబాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,విద్యార్థులకు జిల్లాస్థాయిలో నేటియువతమాదకద్రవ్యాలు-నివారణచర్యలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్,విద్యాధికారిహృదయరాజుముఖ్యఅతిథిగహాజరయ్యారు. ఈసందర్భంగాహృదయ రాజుమీడియాతోవిద్యార్థులనుఉద్దేశించిమాట్లాడుతూ నేటి యువత మత్తుపదార్థాలకుదూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలనుచేరుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత ముందుబాగానఉండాల నీఆయనహితవుపలికారు. ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నవిద్యార్థిని,విద్యార్థులను హృదయ రాజ్ అభినందించారు. ఈ పోటీలలో 84 మంది విద్యార్థులు పాల్గొని తమఅమూల్యమైనసందేశాన్ని ఇచ్చారు.కార్యక్రమంలో బాలుర జూనియర్,కళాశాలప్రిన్సిపాల్,వీరారెడ్డి,అధ్యాపకులుఅఖిలారెడ్డి,పవన్,కుమార్,ఖలీల్,ప్రజానాట్యమండలిజిల్లాగౌరవ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్రెడ్డి,జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్ ఆశన్న, జిల్లానాయకులుతిమ్మప్ప,నరసింహ,ఏలియా తదితరులుపాల్గొన్నారు

## ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 06 ఆగస్టు 2025

# గర్రెపల్లి పి.హెచ్.సి, రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను తనిఖీ చేసిన..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇదేమి రాజ్యం? ఇదేనా పరిపాలన? ప్రోటోకాల్‌కి

# తూట్లు పొడిచిన రేవంత్ సర్కార్!

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ నిర్లక్ష్యానికి?? ప్రోటోకాల్ పై ఉన్న అవమానకర దృష్టికోణానికి నిదర్శనంగా మారింది.ప్రభుత్వ కార్యక్రమం పేరుతో నిర్వహించిన ఈ సభలో, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సాక్షిగా, ప్రోటోకాల్ పక్కనపెట్టి, అధికార హోదా ఉన్న కమీషనర్లు వెనక కూర్చోబెట్టబడి, అధికార హోదా లేని వ్యక్తులు ముందువరసల్లో కూర్చునే పరిస్థితి నెలకొంది.ఇదేనా పాలనా పద్ధతి? ఇదేనా ప్రజాస్వామ్యం?అధికార బలాన్ని, ప్రభుత్వ వేదికలను రాజకీయ వేదికలుగా మలచి ు నియమ నిబంధనలు తుడిచిపెట్టేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల నిధులతో జరిగే కార్యక్రమాల్లో కూడా పార్టీ పంచాయతీలకు ఆస్కారం కల్పించడం అంటే ు ప్రజల ఆకాంక్షల పట్ల అవమానమే కాదు, శాసన ప్రమాణాల పట్ల చులకనదృష్టి.ఇది నిజంగా "రేషన్ కార్డుల పంపిణీ"నా? లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గెలుపు సభనా?రాష్ట్ర ప్రజలే దీనికి సమాధానం చెప్పే రోజు దగ్గరలో ఉందన్నది స్పష్టమవుతోంది.






# జిల్లాలో సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లాలో రైతుల సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లెదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో ప్రస్తుతం 2270 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు 6న ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి మనకు 3,000 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని, వారం రోజులలో అదనంగా మరో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని, రైతులు ఆందోళనతో యూరియాను అదనంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం రైతుల డోసు ఎంత కావాలో అంతే కొనుగోలు చేయాలని, ప్రతి రైతు ఈ విధానాన్ని పాటించాలని అప్పుడే యూరియా పంపిణీ సాఫీగా సాగుతుందని అన్నారు.నాలుగు నెలలకు అవసరమైన యూరియా ఒకేసారి కొనుగోలు చే చేయవద్దని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని , పరిమితికి మించి యూరియా వాడవద్దని ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు .ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత డోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# లోక్ జనశక్తి పార్టీ ఎన్టీఆర్ జిల్లా

## అధ్యక్షుడిగా యేసుపోగు నాగేశ్వరరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావులోక్ జనశక్తి పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా చిలకల్లు గ్రామానికి చెందిన యేసుపోగు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు చందోల సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు మంగళవారం వెల్లడించారు. చిల్లకల్లు ఏసుపోగు నాగేశ్వరరావు గృహం నందు ఏర్పాటుచేసిన లోక్ జనశక్తి పార్టీ సభలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దాదాపు 75 సంవత్సరాలుగా ఉన్న అన్యాయాలను, అక్రమాలను వ్యతిరేకిస్తూ రామ్ లీలా పాస్వాన్ 2000 సంవత్సరంలో బీహార్ రాష్ట్రంలో లోక్ జనశక్తి పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఈ పార్టీ ఉద్దేశం షెడ్యూల్ కులాలు వెనుకబడిన వర్గాలు బహుజనులు రైతులు మహిళలు సహా అన్ని వర్గాల అభివృద్ధి కోసమేనని తెలిపారు.అదేవిధంగా ఆయన ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేశారని అన్నపూర్ణ యోజన అంత్యోదయ అన్నా యోజన రేషన్ వ్యవస్థ లాంటి పథకాల రూపకల్పనలో షెడ్యూల్ కులాల కొరకు అనేక నిర్ణయాల్లో కీలకపాత్రను వహించాడు.పార్టీ స్థాపకుడు రామ్ లీలా పాస్వాన్ ఇకలేని లోటును ఆయన కుమారుడు కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్ పూరిస్తూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థంగా పనిచేస్తున్నారని వారు తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన యేసుపోగు నాగేశ్వరరావు మాట్లాడుతూ రామ్ లీలా పాస్వాన్ చూపిన ఆదర్శాలకు అనుగుణంగా పనిచేస్తానని రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాపై ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టి పార్టీని బలపరచడానికి, ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తాను అని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం పార్టీ ప్రధాన లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు కార్యకర్తలు మీడియా మిత్రులు హాజరై కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ బాబు కారుపాటి రూబేను గొర్రెపాటి మరియమ్మ, అర్లయ్య వెంకటరత్నం కోట ప్రబోజి అన్నెపాకు దుర్గ తాళ్లూరు దుర్గ, తురక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నూతన రేషన్ కార్డులను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు నుండి కొత్త రేషన్ కార్డు రాక ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని, ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోపే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు ఇచ్చే పథకాన్ని ప్రారంభించారు అని ఆయన అన్నారు.రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమందికి 6కేజీ లు చొప్పున అందరికీ సన్న బియ్యం ఇవ్వటం జరుగుతుంది అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ ,కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు( అబ్బులు), దుమ్ముగూడెం మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి (సత్యాలు ) సేవాదళ్ డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి,మండల సీనియర్ నాయకులు,కుంజా శ్రీనివాసరావు, కెల్లా శేఖర్,కోడి చంటి, వర్ష చిన్నారావు,పొడియం సుబ్బారావు, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, సోడి తిరుపతిరావు, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, పాయం వెంకటేశ్వర్లు, అయ్యపురెడ్డి శ్రీధర్, బెర్రి ధర్మేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 28 వరకు ఏటిసి కోర్సులలో వాక్ ఇన్ ప్రవేశాలు....

పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ బి.వెంకట్ రెడ్డి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 28 వరకు ఏటిసి కోర్సులలో వాక్ ఇన్ ప్రవేశాలు నిర్వహిస్తున్నామని పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ బి.వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఐటిఐ, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో ఆగస్టు సెషన్ కు ఐటిఐ కోర్సులలో వాకింగ్ ప్రవేశాలు ప్రవేశాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. 8వ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసు కోవచ్చని, ఆగస్టు 01,2025 నాటికి 14 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐటిఐ ఏటీసీ కు వెబ్ ఆప్షన్ ల ద్వారా ఎంపిక అయ్యే అవకాశం ఉందని, ప్రతిరోజు ఆన్ లైన్ %ఉఛ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% దరఖాస్తులు మధ్యాహ్నం 1 గంట వరకు పెట్టాల్సి ఉంటుందని, ఆగస్టు 28 వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. రిజర్వేషన్ నిబంధనలు ప్రకారం వెబ్ ఆప్షన్ల ప్రకారం సీట్లు కేటాయించపడతాయని ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వపడుతుందని అన్నారు. అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకొని తగిన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ నందు సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# నానో(ద్రవ)యూరియా వాడకం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.సాధారణ యూరియా లో నత్రయని వినియోగ సామర్థ్యం 30% నుంచి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వలన 80 నుంచి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని తెలిపారు. నానో యూరియా మరియు నానో డిఏపి కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చు. ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదాఅవుతుందని పేర్కొన్నారు.ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుంది వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది, ఉపయోగకరమైన పిలకలను మరియు శాఖలను పెంచుతుంది.ఇది పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది.పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించవచ్చు మరియు నిల్వ చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో.బోనాలు

జల్ పల్లి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో.. ఉప్పలమ్మ తల్లి కి ఘనంగా బోనాలుపారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో ఉప్పలమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో ఉప్పలమ్మ తల్లి కి ఘనంగా బోనాలు సమర్పించిన కార్మికులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్. వర్కింగ్ ఇన్స్పెక్టర్ రతన్. సానిటేజర్ ఆఫీసర్ శ్రీనివాస్. ఆర్ ఓ జ్యోతి రెడ్డి. బిల్ కలెక్టర్ జ్యోతి.కంప్యూటర్ . బల్మని.ఇంద్ర. కార్మికులు మరియు ఆటో డ్రైవర్లు బి సురేష్ గణేష్ మరియు పారిశుద్ధ కార్మికులు డ్రైవర్లు పాల్గొన్నారు



# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఆదివాసి గూడేలలో ఆకుపచ్చ జెండా ఎగరవేయాలని ఏఎస్పీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర పిలుపునిచ్చారు. ఆదివాసి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజెప్పి, ఆదివాసి సాంస్కృతి ఆచారాలను పాటిస్తూ ఆదివాసి దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని అన్ని ఆదివాసి సంఘాల నాయకులు కలసికట్టుగా ఈ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకులు కారం గోపాల్, కోరం మురళి, రాజు, దుమ్మగూడెం మండల నాయకులు సోడి సుశాంత్, కారం వినీత్, సురేష్, ప్రసాద్, వీరు, రాంబాయమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాయ్స్ కాలేజీ ముందు ధర్నా చౌక్ దగ్గర ధర్నా కార్యక్రమంలో గర్జిస్తున్న యు ఎస్ పి సి నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసే సంఘం కేవలం టి ఎస్ యు టి ఎఫ్

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 5 ప్రజా గొంతుక న్యూస్ రాష్ట్రంలో విద్యారంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిరంతరం పోరాడుతున్నది ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ ఐక్యంగా పోరాడి అనేక హక్కుల సాధించుకున్న చరిత్ర ఉంది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పాలకుల నియంతృత్వ విధానాల వల్ల ఐక్య ఉద్యమాలు నిర్వీర్యం ఉద్యోగ వర్గం నష్టపోయింది అదే సందర్భంలో యు ఎస్ పి సి చొరవతో కలిసొచ్చిన ఇతర ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సంఘాలతో వేదికను పిఆర్సి బదిలీలు ప్రమోషన్ల సాధనకు జీవో 317ను సవరించాలని సిపిఎస్ రద్దు చేయాలని పోరాటాలు నిర్వహించి క్రిమినల్ కీర్తనలు కూడా ఎదుర్కొన్న చరిత్ర మీకు తెలుసు ప్రధాన డిమాండ్లు జీవో నెంబర్ 25ను సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి అన్ని రకాల పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలి రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్ విడుదల చేయాలి సిపిఎస్ లో రద్దు చేసి ఒపీఎస్ ను పునరుద్ధరించాలి నూతన జిల్లాలకు డీఈఓ పోస్టు ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ డిఇఒ మండలాలకు రెగ్యులర్ ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి నీ గురుకులం పాఠశాల టైం టేబుల్ లో శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి డీఎస్సీ 2008 కాంట్రాక్టు టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అర్హత లేని ఆరోపణలను ఎదుర్కొంటున్న డిఇఓ లను తొలగించాలి అని జిల్లా అధ్యక్షులు కే రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో. జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రాఘవచారి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టి పి టి ఎఫ్ మైముద్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు వెంకటయ్య, గండీడ్ మండలం ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మిగతా మండలాల టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు టీచర్స్ పాల్గొన్నారు.




# పారిజాత నర్సింహారెడ్డిని.. . కలిసిన జర్నలిస్టులు

మహేశ్వరం నియోజకవర్గము సీనియర్ జర్నలిస్టులు. మర్యాదపూర్వకంగా.. కలవడం జరిగింది (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టులు.. మర్యాదపూర్వకంగా కలిసి.. దాదాపు అర్థగంటసేపు మాట్లాడడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గంలో పలుచోట్ల జరుగుతున్నటువంటి.. సమస్యల పైన మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి కి తెలియజేయడం జరిగింది

# కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పాదరక్షణల పంపిణీ



ప్రజాగొంతుక/ ఇనుగుర్తి/ ఆగస్టు /5 కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లెలో క్లబ్బు ప్రెసిడెంట్ మామిడి అశోక్ సహకారంతో జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి సమక్షంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పాదరక్షణల చేతి గ్లౌజులు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఫాస్ట్ జోనల్ చైర్మన్ ఎర్రం శ్రీరాములు సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్ రాపోల్ శ్రీనివాస్ రుద్ర శ్రీకాంత్ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మడిపెద్ది వెంకటేష్ మామిడిసోమయ్య.గ్రామ సచివాలయ సెక్రటరీ వాణి మేడం గ్రామపంచాయతీ సిబ్బంది అఖిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది... డా. జి. అన్నా ప్రసన్న కుమారి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 11-08-2025 నాడు నులిపురుగుల నివారణ మాత్రలను మింగించే కార్యక్రమము 1 నుండి19 సంవత్సరాల వయస్సు వారు అందరూ ఈ మాత్రను వేసుకోవాలి ఈ అల్బెండజోల్ మాత్ర సురక్షితమైనది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము తేది. 11.08.2025 నాడు జిల్లాలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యందు నిర్వహించుచున్నాము అని, మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జరిగిన జిల్లా అధికారుల సమన్వయ కమిటి సమావేశం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ కార్యక్రమములో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రను మింగిస్తారు. 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి పూర్తి మాత్రను మరియు మిగిలిన వయస్సు గల వారికి పూర్తి అల్బెండజోల్ మాత్ర (400 యం.జి) ని మింగిస్తారు అని ఈ మాత్ర సురక్షితమైనదని, ఎలాంటి సమస్యలు తలెత్తవు అని అన్నారు. ఈ కార్యాక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని 2,27,250 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను అందించుటకు సిద్ధంగా ఉంచాము అని అన్నారు. పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది, రక్తహీనత, చదువుపై శ్రద్ద తగ్గడం, చిరాకు, మతిమరపు లాంటి లక్షణాలు ఉంటాయి అని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు మాత్ర మింగటంతో పాటు అదనంగా నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోదించటానికి, పరిసరాల పరిశుభ్రత, పాదరక్షలు ధరించుట, మరుగుదొడ్డి వాడుట, చేతులను శుభ్రంగా కడగడం, పండ్లను, కూరగాయలను కడుగుట, ఆహారం పై మూతను ఉంచుట, పరిశుభ్రమైన నీరును త్రాగుట, గోర్లను చిన్నవిగా ఉంచుకొనుట చేయాలి అని అన్నారు. తీవ్ర అస్వస్థత కలిగిన పిల్లలకు మరియు పాఠశాలలకు గైర్హాజరు అయిన పిల్లలకు 18.08.2025 వ రోజు (మాప్ అప్ డే) నాడు అల్బెండజోల్ మాత్రను మింగిస్తారు. ఇట్టి కార్యక్రమమును వివిధ శాఖల అధికారులు సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి. కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి బి. వేణుగోపాల్ రావు, డి. ఐ. ఈ. ఓ. కల్పన, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి జె.రంగారెడ్డి, జిల్లా ఎస్.సి. సంక్షేమ శాఖ అధికారి బి. వినోద్ కుమార్, జిల్లా హాస్పటల్ ఆర్. ఎం. ఓ. డా. రవీందర్, మున్సిపల్ కమీషనర్, సుల్తానాబాద్, టి. రమేష్, మున్సిపల్ కమీషనర్, మంథని శ్రీ సి.హెచ్. వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ, సూపరిండెంట్, సురేందర్, ఐ.ఆర్.సి.ఎస్. చైర్మెన్ కె. రాజగోపాల్, 108 సర్వీసుల నుండి కుమారస్వామి లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్స్ డ్రైవర్స్ కు ఓనర్స్ కు అవగాహన కార్యక్రమం







ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేసిన సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. ఓదెల రైతు వేదికలో అన్ని గ్రామాల ట్రాక్టర్ డ్రైవర్లకు మరియు ఓనర్లకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లకు ఓనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి స్థానిక తహసీల్దార్ ధీరజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ట్రాక్టర్ డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అతివేగంగా జాగ్రత్తగా నడపకూడదని సూచించారు. టాక్టర్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్, డ్రైవర్స్ కి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని మైనర్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. నిరుపేద కుటుంబాలకి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేసేవారు అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఇసుక సరఫరా చేయకూడదని, అక్రమంగా ఇసుక ను తరలించి అధిక లాభం కోసం ఇసుక డంపులని ఏర్పాటు చేసి తర్వాత అధిక డబ్బులు వసూలు చేసి ఇసుక సరఫరా చేయకూడదు అన్నారు. చట్టవ్యతిరేకంగా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్ తో సరఫరా చేయకూడదు అని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టబరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇసుక రవాణాకు అనుమతులు పరిమితి తప్పనిసరితాసిల్దార్ ధీరజ్ కుమార్ ఇసుక రవాణా అనేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సరఫరా చేయాలని ఓదెల మండలంలో ట్రాక్టర్ లోడుకు ఇసుకకు గరిష్టంగా 1150 రూపాయలు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వాదేశాలను అతిక్రమిస్తే మొదటిసారిగా ఫైన్ 25,000 రెండవసారి సీజ్ చేయబడునని తెలిపారు. ఇసుక రవాణాకు అనుమతులు పరిమితులు తప్పకుండా పాటించాలని లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్య తీసుకోబడుతుందని తహసీల్దార్ దిరాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తోపాటు పోలీస్ సిబ్బంది, 150 మంది ట్రాక్టర్ ఓనర్లు , డ్రైవర్లు పాల్గొన్నారు.

# రామచంద్ర రావు సమక్షంలో బీజేపీలో చేరిన నల్ల మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







ప్రతి కార్యకర్త పార్టీ బలే పోయటం కోసం ఐకమత్యంగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపునిచ్చారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మంగళవారం పెద్దపల్లి పర్యటన సందర్భంగా,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు బీజేపీలో చేరారు.ఈ చేరికతో పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని రామచంద్ర రావు పేర్కొన్నారు. రామచంద్ర రావు రాక సందర్భంగా పెద్దపల్లి కమాన్ వద్ద బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై గజమాలతో ఘన స్వాగతం పలికారు. కమాన్ చౌరస్తా నుండి ఎంబీ గార్డెన్ వరకు కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగిన చేరికల సభలో నల్ల మనోహర్ రెడ్డి రామచంద్ర రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,దేశ భద్రతకు సంబంధించిన చర్యలు ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీజేపీలో చేరిన అనంతరం నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని మోదీ నాయకత్వానికి ఆకర్షితుడై తాను పార్టీలో చేరానని తెలిపారు.గతంలో బీఆర్ఎస్లో ఉన్నప్పుడు ప్రజల సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, బీజేపీలో చేరడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవ చేయవచ్చని ఆయన అన్నారు.తనను సామాజిక సేవా నాయకుడిగా కాకుండా రాజకీయ నాయకుడిగా గుర్తించాలని ప్రజలను కోరారు.నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను అందర్నీ కలుపుకొని పార్టీ విజయం కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని,మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య,గోమస శ్రీనివాస్,కందుల సంధ్యారాణి,గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,సునీల్ రెడ్డి,శిలారపు పర్వతాలు,జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 06 ఆగస్టు 2025

# ఎంపీ వద్దిరాజు డిమాండ్

**ప్రజా గొంతుక/ హైదరాబాద్/ ఆగస్టు /5**




దేశ జనాభాలో 60%పైగా ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా రాజ్యాధికారంలో బీసీలకు సరైన వాటా లభించకపోవడం, చాలా కులాల వాళ్లు చట్టసభల్లో కాలు కూడా పెట్టకపోవడం బాధాకరమన్నారు.బీసీలపై ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా , ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని,ప్రతి వార్షిక బడ్జెట్ లో 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ఆర్భాటంగా ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నదని కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.కామారెడ్డి డిక్లరేషన్ లో, ఎన్నికల మేనిఫెస్టోలో,ప్రచార సభల్లో చేసిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రానికి పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందామని చూస్తున్నదని, కేంద్రంలోని బీజేపీ పాలకులు ఇది తెలంగాణకు సంబంధించిన అంశంగా చూస్తూ ఏ మాత్రం స్పందించడం లేదన్నారు.ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్,అన్ని వర్గాల ప్రజలు వత్తిడి పెంచడంతో తెలంగాణ పాలకులు, కాంగ్రెస్ నాయకత్వం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని హడాహుడి చేస్తున్నదని, ధర్నాలు, ప్రెస్ మీట్స్ వల్ల ప్రయోజనం ఉండదన్నారు.ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు సోనియా, రాహూల్ గాంధీల నేతృత్వంలో అఖిలపక్షాన్ని తీసుకెళ్లడమే ఉత్తమ మార్గమని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ప్రధాని మోడీ కూడా ఓబీసీకి చెందిన వారేనని,ఆయనపై మరింత వత్తిడి పెంచి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టించేందుకు ఇదే సరైన సమయమన్నారు.కాంగ్రెస్,దాని నేతృత్వంలోని ఇండియా కూటమికి లోకసభ, రాజ్యసభల్లో 300 మందికిపైగా సభ్యులున్నారని,బీసీ బిల్లుకు సునాయాసంగా ఆమోదం లభిస్తుందని, ఇందుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర వివరించారు.బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మార్గదర్శనంలో బీసీలంరాజకీయ అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాడుతూనే ఉంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ఆయిల్ పామ్ సాగుతోబంగారు భవిష్యత్తు

జిల్లాఆయిల్,ఫెడ్ఇంచార్జ్ శివ నాగిరెడ్డి. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

బీచుపల్లిలోనిటి.జి.ఆయిల్,ఫెడ్,నర్సరీఆవరణలోఉద్యాన,పట్టుపరిశ్రమశాఖలఆధ్వర్యంలో,టీ.జి.ఆయిల్,ఫెడ్,సహకారంతో ఇటిక్యాల, ఎర్రవల్లి,మానవపాడు మండలాలకు చెందిన గ్రామీణాభివృద్ధిశాఖలలోని వివిధ క్షేత్ర స్థాయి అధికారులైన,అసిస్టెంట్ ప్రోగ్రాంఆఫీసర్,ఇంజనీరింగ్ కన్సల్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఆయిల్ పామ్,పంటపైఅవగాహనమరియుశిక్షణకార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగాజిల్లాఉద్యాన శాఖ అధికారి ఎం ఏ అక్బర్,టీ.జీ.ఆయిల్,ఫెడ్ జిల్లా ఇంఛార్జిజి శివ నాగిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మీడియాతోమాట్లాడుతూ, జిల్లా ఉద్యానశాఖ అధికారి 2025-26ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 3500 ఎకరాల ఆయిల్ పామ్,లక్ష్యంగాకేటాయించడం జరిగింది.ఈ లక్ష్యాన్ని ఉద్యాన శాఖ,టీ.జీ.ఆయిల్ ఫెడ్, పంచాయతీరాజ్,మరియుగ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో పూర్తిచేయాలనేఉద్దేశ్యంతోఈకార్యక్రమంనిర్వహించినట్టువారురైతులకుతెలియజేశారుఆయిల్ పామ్ పంట అనేదిఒకసారివేసుకుంటే30సంవత్సరాలవరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందనీ, చీడపీడలబెడదతక్కువ,అకాలవర్షాలకు,వడగండ్లకుఈపంటఎలాంటి నష్టం జరగదు,అంతర్ పంటలతోఅదనపుఆదాయాన్ని పొందవచ్చు. అదేవిధంగా ఆయిల్, పామ్చట్టం1993ప్రకారం ప్రతి నెల నిర్దేశించిన ధరకు కంపెనీ కొనుగోలు చేయడం జరుగుతుంది. నాణ్యమైన మొక్కలను ప్రభుత్వపరంగారైతులకుకేవలం20రూపాయలకేఅందజేయడంజరుగుతుంది,డ్రిప్పుసదుపాయం ఎస్సీ ఎస్టీరైతులకు 100%,సన్న




చిన్న గారు రైతులకు90%,పెద్దరైతులకు80%సబ్సిడీపైఅందజేయడం జరుగుతుంది. అదేవిధంగాపంటనిర్వహణకు ?2100, అంతర పంటలకు ?2100 ఇలా ఒక ఎకరానికి ?4,200 ప్రతి సంవత్సరం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందనీ ఇలా నాలుగుసంవత్సరాలకు గాను ?16,800 రైతులు సబ్సిడీద్వారాపొందవచ్చునని రైతులకుఎలాంటి మార్కెటింగ్ ఇబ్బంది కూడా ఉండదు. కావున రైతులు పెద్ద సంఖ్యలో ఈ ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలని క్షేత్ర స్థాయిఅధికారులకు తెలియజేయడంజరిగింది. ఈకార్యక్రమంలోఅలంపూర్ ఉద్యాన అధికారి ఇమ్రానా, ఐజా ఉద్యాన అధికారి మహేష్, టీజీ ఆయిల్ఫెడ్క్లస్టర్,అధికారులురామకృష్ణ,త్రివిక్రమ్,రాంబాబుతదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి విధుల పై సమీక్షా : ఆర్డీవో

ప్రజాగొంతుక(పాపన్నపేట, ఆగస్టు 05 )రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంను రెవెన్యూ అధికారులు పటిష్టంగా అమలు చేయాలని ఆర్డీవో రమాదేవి ఆశాఖ సిబ్బందికీ ఆదేశించారు. మంగళవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత ధ్రువ పత్రాలను పరిశీలించారు. సమస్యలను పరిష్కరించాలని వారికీ సూచించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా బిఎన్ఆర్ కేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ప్రతి సమస్యకు ముందుండి పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంఘం బిఎన్ఆర్ కేఎస్ అని అన్నారు కార్మికుడు బ్రతికున్నంత వరకు లేబర్ కార్డును కొనసాగించాలని, 50 సంవత్సరాలు నిండినా ప్రతి కార్మికుడికి 5000 రూపాయల పెన్షన్ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం బి.ఎన్.ఆర్.కె కార్మికుడు పెనిమిల్లి కిష్టయ్య అనారోగ్యానికి గురై గత రాత్రి మృతి చెందగా బచ్చన్న పేట టౌన్ అధ్యక్షులు గంధమల కృష్ణయ్య విషయం తెలుసుకొని నిత్యం మనతో కలిసి పని చేసినటువంటి కార్మికుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించి తన పార్థు దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో,రాగిరి సత్యనారాయణ, అల్వాల రాజు, కొల్లూరు రామచంద్రం, దేవరకొండ వెంకటయ్య, పెనిమిల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ బీసీ బిల్లుపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి

## ఢిల్లీకి కదిలిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణలో 42 % బీసీ రిజర్వేషన్ల సాధనకై, ఆగష్టు 5, 6, 7 తారీఖులల్లో జరుగుతున్న బీసీ ఉద్యమానికి ఢిల్లీకి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, ఆరేళ్ల భాస్కర్ ,నీల రమేష్ తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుంది అని, బీసీ రిజర్వేషన్ అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. బిజెపి పార్టీ బీసీలపై తమచిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని నిరూపించుకుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు.



# యెల్లమ్మ బండలో దారుణ హత్య

కుత్బుల్లాపూర్ ఆగస్టు 05 ( ప్రజా గొంతుక )మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని యెల్లమ్మబండలో భయానక హత్య జరిగింది.యెల్లమ్మ బండ గుడ్ విల్ హొటల్లో చాయ్ తాగుతున్న వ్యక్తిని ఆటోలో వచ్చిన దుండగులు మంగళవారం సాయంత్రం విచక్షణ రహితంగా నరికి హత్య చేశారు.హత్యకు గురైన వ్యక్తి ముషీరాబాద్ కు చెందిన మహబూబ్ (35)గా గుర్తించారు. మహబూబ్ కూడా కరుడు గట్టిన నేరస్తుడని,అతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో 13 కేసులకు నమోదు అయ్యాయని,పాత కక్షల కారణంగా హత్య చేసినట్టు అనుమానిస్తున్న పోలీసులు.సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.హత్యకేసు కు సంబంధించి వివరాలను బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మీడియాకు వెల్లడించారు. నలుగురు వ్యక్తులు ఆటోలో వచ్చి హొటల్లో ఉన్న ముషీరాబాద్ కు చెందిన రౌడీషీటర్ ఎం.డి మహబూబ్ (35)ను ముగ్గురు వ్యక్తులు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం అందిందని అన్నారు.వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించాలని తెలిపారు.ఎం.డి మహబూబ్ గత%శీ% లో రౌడీ షీటర్ అని అతనిపైన వివిధ పోలీస్ స్టేషన్ లో 13 కేసులు ఉన్నాయని,అందులో ఎక్కువగా దొంగతనం కేసులతోపాటు పఠాన్ చెరువు లో హత్య కేసులో సైతం నిందితుడిగా ఉన్నట్లు డీసీపీ తెలిపారు. నిందితుల కోసం ప్రత్యేకంగా గాలిస్తున్నట్లు తెలిపారు.



# గుండెపోటుతో యువకుడు మృతి

## నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, వి ఎస్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు గొడుగు సంపత్ మృతి వారికి తీరని లోటని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. సంపత్ గుండెపోటుతో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పాడేమోసిన అనంతరం చైర్మన్ శ్వేతా వెంకన్న, మృతులు సంపత్ మరణించడం చాలా బాధాకరమని ,ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సెల్ఫీ దిగుతూ నాగార్జున సాగర్ డ్యాంలో యువకుడి గల్లంతు

నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :05నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ డ్యాం దిగువనసెల్ఫీ దిగుతూ యువకుడు గల్లంతైన ఘటన సోమవారం సాయంత్రంజరిగింది.అతణ్ని రంగారెడ్డి జిల్లా మంచాల మండలంజాపాల్కు చెందిన శివగా గుర్తించారు. మిత్రులతోకలిసి సాగర్కు వచ్చిన శివ బ్రిడ్జిపై సెల్ఫీ దిగుతుండగాఈ ఘటన జరిగింది. ఇవాళ శివ స్నేహితులుపోలీసులకు ఫిర్యాదు చేశారు.వారు గాలింపు చర్యలుచేపడుతున్నారు.గాలింపు చర్యలు చేస్తున్నటువంటి. సాగర్ సీఐ శ్రీను నాయక్ సార్.. ఎస్సై ముత్యాలు సార్. మరియు హాలియా ఫైర్ డిపార్ట్మెంట్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర సార్ సిబ్బంది .. నల్గొండ జిల్లా ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం.(ఆపదమిత్ర జిమ్ము శివ) పాల్గొనడం జరిగింది.)